TIMES OF VARTHA (08-02-24)fFFg_times of varha main (13-2).qxd 2/8/2024 6:37 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 08 - ఫిబ్రవరి - 2024| సంపుటి : 16| సంచిక : 214| పేజీలు 11 | వెల : 6/-





## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

### విద్యార్థులతో ముచ్చటించి ధైర్యం చెప్పిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం మెట్రోలో ప్రయాణించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ మెట్రో వద్దకు చేరుకుని టికెట్ తీసుకుని ట్రైన్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్షల సమయం కావడంతో ధైర్యంగా ఉండాలని, ఒత్తిడికి లోనుకాకుడదని సూచించారు. పరీక్షల్లో మంచి ప్రతిభ చూపేందుకు సూచనలు చేశారు. ఆ తరువాత పలువురు ప్రయాణికులతో మాట్లాడారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ హోదాలో మెట్రోలో ప్రయాణించడం ఇదే తొలిసారి. నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని దిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణించి ఆశ్చర్యపరిచారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీ భద్రతతో కూడిన కాన్వాయ్‌ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్ కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము బుధవారం సందర్శించారు.

# దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు

- ఉత్తరం..దక్షిణం అంటూ విభేదాల సృష్టి
- మా రాష్ట్రం..మా టాక్స్.. మా వనరులు అంటే ఎలా
- దేశంలో అస్థిరతను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నా
- దేశాభివృద్ధితోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- రాష్ట్రాలకు ఇతోధికంగా నిధులు అందిస్తున్నాం
- రాహుల్ స్టార్టప్ పనిచేయదంటూ పరోక్ష వ్యాఖ్యలు
- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మాది
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం
- కాంగ్రెస్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 : దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని

మిగతా 11లో..

## నేటినుంచి అసెంబ్లీ బడ్జె సమావేశాలు



11లో..

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష
- మంత్రులు అందుబాటులో ఉండాలని సూచన

## డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ

- రిమోట్ సెన్సింగ్ తెలంగాణ ఎంవోయూ
- సిఎం రేవంత్, ఇస్రో చైర్మన్ సోమనాథ్ సమక్షంలో ఒప్పందం



11లో..

# మనది ఎప్పుడూ ప్రజాపక్షమే

- రెండు నెలలైనా హామీలు పట్టని కాంగ్రెస్
- జనగామ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి7 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జనగామ అంటే అమితమైన ప్రేమ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగురవేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 60 రోజులు పూర్తయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని తెలిపారు. రూ.4వేల పింఛన్ ఇస్తామని ఊదరగొట్టారని..



కానీ ఉన్న రెండు వేల పెన్షన్‌ను కూడా కట్ చేశారని విమర్శించారు.

మిగతా 10లో..

## ఎన్నికల ముందు కెసిఆర్ కొత్త డ్రామాలు

- గతంలో కృష్ణా ప్రాజెక్టులపై నిద్ర పోయారు
- రాయలసీమ ప్రాజెక్టులు కట్టుకునేలా మిన్నకున్నారు
- మంత్రి జూపల్లి కృష్ణావు ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి7 : కేసీఆర్ కొత్త నాటకానికి తెర తీశారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కృష్ణా జలాలపై మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమం చేస్తామని బీరాలు పలికారని, తప్పు చేసిన వారే భయపడుతారని అన్నారు. గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి కాబట్టి పరువు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కృష్ణాలో నీటి వాటా కోసం కనీసం

మిగతా 10లో..



## ఇడి కేసులో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు



### 17న హాజరు కావాలని ఆదేశించిన రౌస్ ఎవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 : ఎక్సైజ్ పాలసీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఐదుసార్లు తమ సమన్లను బేఖాతారు చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఢిల్లీ రౌస్‌ఎవెన్యూ కోర్టు బుధవారం నాడు ఆదే శాలిచ్చింది. ఫిబ్రవరి 17న

మిగతా 8లో..

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

- మరింత ముందుకు తీసుకుని వెళతాం
- వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి7 : హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అభివృద్ధిలో హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా నిలుపుతామని అన్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు



మిగతా 10లో..

## తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించాలి



6లో..

అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం 12న మహాధర్నా

వికారాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

TIMES OF VARTHA (08-02-24)fFFg_times of varha main (13-2).qxd 2/8/2024 6:37 AM Page 2



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024



## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసులో అంగన్వాడీల సమ్మె నోటీస్



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ ఆఫీసులో సూపర్వైజర్ కి ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో బాన్సువాడ ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ పాల్గొనుచున్నామని సమ్మె నోటీస్ అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా సమ్మె గోడ పోస్టర్లను అంగన్వాడి లతో కలిసి. అంగన్వాడి యూనియన్. జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన కార్మిక వర్గాల సమస్యలను పరిష్కరించలేదని, పని భారం పెంచి పనికి తగ్గట్టు వేతనం ఇవ్వకపోగా నూతన విద్యా విధానంతో పాటు కార్మికుల హక్కులు హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని, లేబర్ కోడ్లను రద్దుచేసి ఎనిమిది గంటల పని దినములను అమలు చేయాలని..ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి సురేష్ డిమాండ్ చేశారు.అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు అమలుపరిచి యాక్టివిటీ ప్రకారం 26 వేల వేతనం ఇవ్వాలని. పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యంతో పాటు పెండింగ్ లో ఉన్న. టి ఏ, డి ఏ లను. హౌస్ రెంట్లను. గ్యాస్ బిల్లులు. డిసెంబర్ నెల జనవరి నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బందును. బాన్సువాడ నియోజకవర్గంలోని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమ్మె విజయవంతం చేయాలని సురేష్ ప్రతి ఒక్క కార్మికులకు పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో. సిఐటియు.జిల్లా కమిటీ సభ్యులు.ఎండి. ఖలీల్ , అంగన్వాడి యూనియన్ నాయకులు. మహాదేవి. రేణుక. ఇందిరా. బాలమణి. అరుణ. తదితరులు, పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలి

**- పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సురేష్**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్ యు) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ గత ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను ప్రభుత్వము వెంటనే అందించాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్స్, స్కాలర్షిప్లతో విద్యార్థులు కళాశాలలకు చెల్లిస్తూ చదువుకుంటున్నారు. ఇలాంటి సందర్భంలో మూడు సంవత్సరాల నుండి కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు ఒత్తిడి తేవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, పరీక్షల సమయంలో ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉందని, కాబట్టి ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు తీసుకురావాలని నినాదంతో అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల పట్ల బాధ్యతగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను, స్కాలర్షిప్లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహం, బిసి బాలికల వసతి గృహం రెండూ కూడా చాలా సంవత్సరాల నుండి అద్దె బిల్డింగులలో నడపడం జరుగుతుందన్నారు. దీనివలన విద్యార్థులకు రూములు సరిపోక, మరుగుదొడ్ల సమస్య, నీళ్ల సమస్య, విద్యార్థులను వెంటాడుతుందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని బాలికలకు వసతిగృహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండేలాగా పక్కా భవనాలను నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సరిచంద్, ముఖేష్, దినేష్, జిల్లా నాయకులు నవీన్, రోహిత్, అరవింద్ శ్రీనివాస్, బాబూలాల్, ప్రవీణ్, జైపాల్, అక్షయ్, శంకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఆన్ లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మోడల్ స్కూల్లో సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు ప్రిన్సిపల్ భానుమతి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ క్రైమ్ డిఎస్పి కామారెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆన్లైన్లో జరుగుతున్న మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా బ్యాంక్ అకౌంట్ మోసాల గురించి వివరిస్తూ అనవసరమైన లింకులు గాని ఓటీపీలు గాని ఇతర రిక్వెస్టు గాని మనమెట్టి పరిస్థితుల్లో ఆమోదం తెలుప´వద్దని వివరించారు. ముఖ్యంగా యువత పరిచయం లేని వ్యక్తులతో చాటింగులు, సంక్షిప్త సమా చారాలు చేయవద్దని ఒకవేళ అలాంటి పరిస్థితులు ఉంటే 1930కు వెంటనే సమాచారం ఇచ్చిన ట్లయితే ఆన్లైన్ మోసాల నుండి రక్షించుకోవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సదా శివనగర్ తాసిల్దార్ హిమబిందు మాట్లాడుతూ సోషల్ మీడియా, వాట్సాప్ ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రిన్సిపాల్ భానుమతి మాట్లాడుతూ కళా శాలలో సైబర్ క్రైమ్ యువత ఏ విధంగా మోసాలకు గుర వుతున్నారో వివరించారు. సైబర్ క్రైమ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అంద జెసారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్. రాజు, ఎ ఎస్సై నరసయ్య, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాసరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్ రావు ఐఎస్ఆర్ డి ఎన్ జి ఓ ఎస్ ప్రతినిధులు రాజేందం,రవలి పాఠశాల సైబర్ క్రైమ్ ఇన్చార్జీలు లింగమయ్య, జిజియా ఉపాధ్యాయులు రాజ శేఖర్,రాజేందర్,చిత్ర,అనిత,నీరజ,అరవింద్,రమేష్,విద్యారమణ,వాసవి,కృష్ణప్రియ పాల్గొన్నారు

## జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తో పలు అంశాలపై సమావేశం అయి కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చాలా మంది నేతలు పార్టీ ఫిరాయించేందుకు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో కొందరు నేతలు నేరుగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు.తాజాగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ముహమ్మద్ అలి షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పట్ల ప్రజలు ఇతర పార్టీ నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తుందన్నారు.త్వరలోనే గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తామన్నారు.త్వరలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ, రైతుబంధును ఎకరాకు పదిహేను వేల రూపాయలను అందించ బోతున్నట్టు చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు.ఇలాంటి జనరంజక పథకాల ద్వారా పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ అన్వర్, మహమ్మద్ ఇషాక్ షేరు, పాత శివ కృష్ణమూర్తి, పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్, గడ్డం ఇందు ప్రియ వైస్ చైర్మన్, చాట్ల వంశీ, రవీందర్ గౌడ్, ఉర్దొండ వనిత, మామిళ్ళ రమేష్, ఆస్మా మొహమ్మద్ అంజద్, మమతా సాయిబాబా, శంకర్రావు, సుతారి రవి, తేజపు మానస ప్రసాద్, ఇల్లెందుల లత వేణు, తాటి లావణ్య ప్రసాద్, పడిగే సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసిల్దార్



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్లో బుధవారం తాసిల్దార్ హిమబిందు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు పరిశీలించిన తాసిల్దార్ సంతృప్తి వ్యక్తం చేస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భానుమతి, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ కు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టెంట్ హౌస్ స్వామి శాలువా కప్పి సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయ గౌడ్, మంజుల రాములు, కాంగ్రెస్ నాయకులు పిల్లి సంతోష్, వడ్ల శ్రీనివాస్,యూత్ ప్రెసిడెంట్ గజ్జలబాబు, బాలరాజు, ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రాజలింగం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి తదితరులు తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలిగించాలి


**రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలగాలని, ఈ దిశగా మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రి పర్యటనలో, రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన, రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్ధరాత్రి వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందని ప్రజల్లో నమ్మకం రావాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన అన్నారు. అభయహస్తం క్రింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు, హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చిన, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధిదారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మహిళలకు రూ. 2,500 పెన్షన్, రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని, ఇచ్చిన తెలంగాణ ను కాపాడుకుంటామని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో, అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి, సురక్షితమైన త్రాగునీరు అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎస్.ఆర్ .ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:

ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ పట్టణంలో రామబాయి అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతిరూపం మాత రమాబాయి అంబేద్కర్ 1898 ఫిబ్రవరి 7వ తేదీన జన్మించినది. బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి బిసి, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ ,వర్గాల్లో వెలుగును నింపిన జ్యోతి , బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఉన్నత చదువులు చదువుకొరకై నిరంతరం శ్రమించి తన పిల్లలను త్యాగం చేసి, తన జీవితాన్ని త్యాగం చేసి, ఉన్నతమైన వ్యక్తిని అంబేద్కర్ ను దేశానికి అందించిన మాతృమూర్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి సాయి కుమార్, రెడ్డి పర్వయ్య,రాజబాబు,మేరీ,తరుణ్, తదితరులు, పాల్గొన్నారు

## రుణమేళ కు అపూర్వ స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్



సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రారంభించాలనే వారి కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి నిమ్స్ మేలో బుధవారం రుణమేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఔత్సాహికు ల నుండి అపూర్వ స్పందన లభించింది.ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 వరకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్టు నివేదిక తయారీ ,రుణం పొందే ప్రక్రియ, వాటికి అవసరమైన పత్రాలు తదితర అంశాలను కోలంకషంగా వివరించారు. ప్రముఖ ప్రభుత్వ రంగ ప్రైవేటు బ్యాంకు ప్రతినిధులు ఈ రుణమేళాలో పాల్గొన్నారు. ఈ యొక్క అవకాశాన్ని గ్రామీణ ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిమ్స్ మేలో అసోసియేటెడ్ ఫ్యాకల్టీ మెంబర్ అయిన స్వప్న కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ మే అధికారులు దిబ్బేందు చౌదరి, కోటేశ్వరరావు పలువురు, పారిశ్రామికవేత్తలు, పలు బ్యాంకుల చీఫ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024



# బారాస పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం





## బాన్సువాడ నియోజకవర్గం దిశ నిర్దేశం చేసిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి......

**టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:**

మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంబాన్సువాడ పట్టణం, కొల్లూరు రోడ్డు లోని ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ ఆవరణలో బుధవారం భారీ ఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పోలైన ఓట్లలో కేవలం 1.8 శాతం తక్కువ తేడాతో రాష్ట్రంలో అధికారం కోల్పోయాం.కాంగ్రెస్ పార్టీకి 92 లక్షల ఓట్లు వస్తే, బారాస పార్టీకి 87 లక్షలు ఓట్లు వచ్చాయి.14 స్థానాలలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయాం.20 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారిస్తే సరిపోయేది.అయినా వెలుగు విలువ తెలియాలంటే చీకటి అనుభవం తెలియాలి. ప్రజలకు కూడా కేసీఆర్ పరిపాలన వెలుగు, కాంగ్రెస్ చీకటి పాలన తెలియాలి.2028 లో ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో బారాస పార్టీని గెలిపిస్తారు. బారాస పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాం.రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం మనది కాకపోయినా, నేను బాన్సువాడ ప్రజలు ఎన్నుకున్న స్థానిక శాసనసభ్యుడిని. కష్టపడి గెలిపించిన నాయకులకు, కార్యకర్తలు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.రాజ్యాంగం ప్రకారం ప్రోటోకాల్ పాటించాల్సిందే, ఏ మాత్రం తేడా వచ్చినా ఊరుకునే ప్రసక్తే లేదు.మీకు మర్యాద ఇస్తాను, కానీ మమల్ని అవమానించాలని చూస్తే రెట్టింపు చేస్తాను. మర్యాద ఇచ్చిపుచ్చుకునే విదంగా ఉండాలి.మా నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరిగినా ఊరుకోను. ఎవ్వరికీ అన్యాయం చేయకూడదు అన్నదే నా సిద్దాంతం. అలా అని మాకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు.ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకుడు సిగ్గు లేకుండా బాన్సువాడ నియోజకవర్గంలో తిరుగుతున్నాడు. ఆయన ఎమ్మెల్యే గా మూడు సార్లు ఉండి స్వంత ఊరిలో పేదలకు ఒక్క ఇల్లు కట్టలేదు. ఆయన స్వంత ఇంటి ముందు ఉన్న ప్రభుత్వ స్కూల్ భవనం పడిపోతున్నా నిర్మించలేదు.అధికారంలో ఉన్నప్పుడు నేను ఎవ్వరిపై వ్యక్తిగతంగా కక్ష సాదించలేదు. మా మండల, గ్రామాల నాయకులకు కూడా అలా చేయమని చెప్పలేదు.నేను కక్ష సాదిస్తే ఎవ్వరు మిగిలే వారు కాదు. నేను అలాంటి వాడిని కాదు. నా మనస్సు అలాంటిది కాదు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వారికి హుందాతనం ఉండాలి. రేవంత్ రెడ్డి కేసీఆర్ ని రండ అని దూషించడం పద్దతి కాదు.మేము కూడా 39 మంది శాసనసభ్యులం ఉన్నాం.ముందుగా ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయండి. ఇస్తే మేము కూడా సమర్థిస్తాం. ఇయ్యకపోతే ఖచ్చితంగా నిలదీస్తాం.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంటే రాకపోతే ఇవ్వలేమని ముందే చెప్పారు.ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రూ. 2 లక్షల రుణ మాఫీ చేయండి.రైతుబంధు రూ. 15,000 ఇస్తామన్నారు ఇంతవరకు పాత ప్రకారం కూడా రాలేదు.జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయిస్తారు.జహీరాబాద్ ఎంపీఅభ్యర్థి గెలుపును బాన్సువాడ నియోజకవర్గమే నిర్ణయిస్తుంది.నిజాంసాగర్ నీటి విడుదల విడతల వారిగా జరుగుతుంది. ఎకరం కూడా ఎండిపోకుండా నీటిని విడుదల చేస్తాం.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన తిరిగి మిమ్మల్ని సర్పంచ్ లుగా గెలిపిస్తాను.ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు అందరికీ చెప్పి ఓట్లు అడుగుతాను.మీ కృషితో నేను ఎమ్మెల్యే గా గెలిచాను. ఇప్పుడు కష్టపడి మిమ్మల్ని అందరినీ సర్పంచ్ లుగా గెలిపిస్తాను. ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తాను.రాష్ట్రంలో మన దగ్గర జరిగనంత అభివృద్ధి ఎక్కడ జరగలేదు.బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధిలో నిండు కుండలా ఉన్నది.నియోజకవర్గ ప్రజలకు రోజు అందుబాటులో ఉంటాను. మీ కష్ట సుఖాలలో తోడుగా ఉంటాను అని ఆయన తెలిపారు.నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారంభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... స్పీకర్లు గెలవరనే ఆచారాన్ని పోచారం శ్రీనివాసరెడ్డి మీ అందరి సహాకారంతో గెలిచి చరిత్ర తిరగరాసారు.పోచారం ఓడిపోతారని బెట్టింగ్ లు కట్టారు. కానీ దేవుడి ఆశిర్వాదం, మీ కష్టంతో విజయం సాదించాం.పోచారం శ్రీనివాస రెడ్డి ని గెలిపించిన మీ అందరికీ పేరుపేరునా పాదాభివందనాలు.23, 464 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇది మామూలు విషయం కాదు. ఇందులో మీ కృషి ఉన్నది.ఇందులో 23 నా పుట్టినరోజు రోజు, నా ఇద్దరు పిల్లల పుట్టిన రోజు 4, నా శ్రీమతి పుట్టినరోజు 6.నియోజకవర్గంలోని ప్రతి నాయకునికి, కార్యకర్తకు అండగా మా కుటుంబం ఉంటుంది. మా నాయకులు, కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే వీపులు పలుగుతాయి.పోచారం శ్రీనివాసరెడ్డి 2004 నుండి 2014 వరకు అధికారంలో లేరు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.అందరూ దైర్యంగా ఉండండి. మీకు ఎల్లవేళలా నేను అండగా ఉంటాను. మన వెనుక పోచారం శ్రీనివాసరెడ్డి ఉన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోవడంతో ఇప్పుడు రాష్ట్ర ప్రజలు ఎంతో బాధపడుతున్నారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యధికంగా అభివృద్ధి చెందింది.రైతుబంధు, పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలు అమలు అయ్యాయి.కాంగ్రెస్ పాలనలో ఇంతవరకు రైతుబంధు రాలేదు. అదే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఇప్పటికే వచ్చి ఉండేది.కళ్యాణలక్ష్మీ తో పాటుగాపెళ్లికి తులం బంగారం అన్నారు, ఇంకా ఇవ్వలేదు.కాంగ్రెస్ నాయకులు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. 6 హామీలలో కేవలం ఒక్కటే బస్సు ఫ్రీ అమలు చేస్తున్నారు. అందులో కూడా ఇబ్బందులే.తెలంగాణ తెచ్చి, పది సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పని చేసిన కేసీఆర్ ని రేవంత్ రెడ్డి రండ అనడం కరక్ట్ కాదు.ఏ ఎన్నికలలో అయినా స్థానికుడినే బాన్సువాడ ప్రజలు గెలిపిస్తారు. గత 15 సంవత్సరాలుగా నేను ప్రజల మధ్యనే ఉన్నాను. మీ సేవలోనే ఉన్నాను. ఏ కార్యకర్తకు ఇబ్బంది ఉన్నా 24 గంటలు అండగా ఉన్నాను. పేదలకు స్వంతంగా సహాయం చేస్తున్నాను.త్వరలోనే ఎంపీ ఎన్నికలు వస్తున్నాయి.అధిష్టానం అవకాశం ఇస్తే జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటిచేయడానికి సిద్ధంగా ఉన్నాను.జహీరాబాద్ ఎంపీ స్థానం విజయంలో ఎప్పుడు కీలకమైనది బాన్సువాడ నియోజకవర్గమే అని తెలిపారు.బారాస బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి..మీ అందరి ఆశీర్వాదంతో పోచారం శ్రీనివాసరెడ్డి 7 వ సారి ఎమ్మెల్యేగా విజయం సాదించారు.బాన్సువాడ నియోజకవర్గంలో గత పదేళ్ళలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను జరిగాయి.జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి విజయాన్ని బాన్సువాడ నియోజకవర్గం నిర్ణయిస్తుంది.పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థిగా పోచారం భాస్కర్ రెడ్డి నిలబడితే మనమందరం కష్టపడి బారీ మెజారిటీతో గెలిపించుకోవాలి.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ గ్రామ స్థాయిలో కష్టపడి తిరిగి వచ్చే ఎన్నికలలో విజయం సాధించేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా పదవీ కాలం ముగిసిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను సభా వేదికపై సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నేనావత్ బద్య నాయక్ రాథోడ్, బారాస బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ,రాష్ట్ర యువ నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి, తోపాటు బారాస మండల కన్వీనర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# బోర్లం గ్రామంలో స్పెషల్ శానిటైజేషన్ హాజరైన స్పెషల్ ఆఫీసర్ పి. నాగేశ్వరరావు



**టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలంబోర్లం గ్రామంలో బుధవారం నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో బోర్లం స్పెషల్ ఆఫీసర్ మండల్ ఎంఈఓ నాగేశ్వరరావు భాగస్వాముల యారు. అందులో భాగంగా గ్రామంలోని ఎల్లమ్మ కాలనీ వద్ద రోడ్లను ఊడ్చి శుభ్రపరచడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ గల్లీ వద్ద మురికి నీటి కాలువలు శుభ్రం చేయడం జరిగింది. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో అంటువ్యాధులు రాకుండా ,దోమలు లేకుండా పచ్చదనం పరిశుభ్రతతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు .ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, మండల రైతుబంధు డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్, జనార్దన్ రెడ్డి, విట్టల్ రెడ్డి. కమ్మరినర్సింలు ,మార్కెట్ చైర్మన్ నర్సింలు, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్ , మజీద్ సెక్రటరీ సయ్యద్ మంజూరు ,కమ్మరిచిన్న గంగారం, అశోక్, గడ్డమీదిబుజ్జన్న, బెల్లాలకాశిరం,జగ్గాఆనందకుమార్ , చిన్ననరసింహులు, తదితరులు, పాల్గొన్నారు.

# పిడీఎస్ బియ్యం పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు



**టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 22.40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. రాజీవ్ నగర్ కు చెందిన రేవూరి ప్రభాకర్ వద్ద 9.15 క్వింటాళ్ల, జెపియన్ రోడ్లు కోడి ప్యాక శ్రీనివాస్ వద్ద 2. 25 క్వింటాళ్లు, కిష్టమ్మ గుడి సమీపంలో మమ్మద్ అజిజ్ వద్ద 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మల్లికార్జున బాబు, డిప్యూటీ తాసిల్దార్ కిష్టయ్య ఆధ్వర్యంలో బుధవారం పంచనామ నిర్వహించి, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు నాగారం గ్రామాలలో బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య బృందంతోపాటు మణికంఠ ప్రైవేట్ దంత వైద్యశాల వైద్య బృందం సిబ్బంది కలిసి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు సేవలు అందించి, ఉచిత మందులను అందజేశారు. అనంతరం నాగారం, కొల్లూరు, గ్రామ లలో విద్యార్థినిలు శ్రమదానం చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ శీతాకాల శిబిరం ముగింపు సందర్భంగా సమావేశం నిర్వహించి విద్యార్థినిలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, ఈ. జయ కుమారి, పాఠశాల హెచ్ఎం కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్ది గంగాధర్, టి .రమ్య ,అధ్యాపకులు పద్మ, స్వప్న, అనుపమ, ఆబేద్ అలీ, జాఫర్, పంచాయత్ కార్యదర్శి, ప్రత్యేక ఆఫీసర్లు, లతోపాటు గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి రమాభాయి జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి**

తల్లి రమాబాయి జయంతిని పురస్కరించుకొని ఫరీద్ పేట్ గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ తరపున మచారెడ్డి మండలం పరీద్ పేట గ్రామంలో జయంతి ఘనంగా నిర్వహించి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా ఎన్నుకోబడిన బాలరాజ్ జిల్లా అధ్యక్షుడిగా హరిలాల్ గ్రామం తరపు నుండి సన్మానం చేసారు. ఇందులో ముఖ్య అతిధులుగా గౌరవ వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బట్ట వెంకటరాములు, మేకల భూమయ్య, బాంసేఫ్ జిల్లా కోకన్వీనర్ బట్ట రాజు, దీపక్ గౌడ్, తమ్ముడి స్వామి, మేకల రాజు, దేవొళ్ళ రాజు, కొంగుల భూమేష్, కొనొల్ల గోపాల్, రాజశేఖర్, బట్ట నరేష్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపై బాల్క సుమన్ వ్యాఖ్యలు శోచనీయం



**టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:**

సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని బల్క సుమన్ దూషించడం శోచనీయమన్నారు. టిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే మతి భ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అనంతరం బాన్సువాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, నార్ల రత్నకుమార్ గుప్తా, నార్ల రాఘవేంద్ర గుప్తా, మధుసూదన్ రెడ్డి, హనుమాన్లు, వెంకట్ రెడ్డి, అఫ్రోజ్, లాయక్,అక్బర్, రహీం, అన్వర్, తదితరులు, పాల్గొన్నారు.

# చల్మేడ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై గ్రామ సభ

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట మెదక్**

మెదక్ జిల్లానిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో బుధవారం గ్రామ ప్రత్యేక అధికారి, నిజాంపేట ఎంపిడిఒ జగదీశ్వర చారి అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి జగదీశ్వర చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం నుంచి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆకుల మైపాల్, బాజా నాగరాజు, ఫీల్డ్ మెన్ బిక్షపతి, కారోబర్ రమేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ని కలిసిన బోర్లం బి ఆర్ ఎస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:**

బాన్స్ వాడ ఎస్ ఎం బి పంక్షన్ హల్ లో బుధవారం జరిగిన నియోజకవర్గం బి ఆర్ ఎస్ కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశం లో బోర్లం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిజామాబాదు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ని కలసి పార్టీ ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు ,మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు,బి ఆర్ ఎస్ మండల కోశాధికారి మన్నె చిన్న సాయిలు,బోర్లం బి ఆర్ ఎస్ నాయ కులు పట్లోళ్ల పర్వా రెడ్డి, పుట్టి లక్ష్మణ్,మన్నె నాగ భూషణం, జగ్గా ఆనంద్ కుమార్, డాక్టర్ సాయిలు,పట్లోళ్ల ఇంద్రశేనా రెడ్డి,మన్నె రమేష్గంగం, బసప్ప, మంద సాయిలు, బేగరి సాయిలు,వెంకటి,గంగారాం,గుజ్జరీ బుజ్జన్న,కప్ప సంగమేష్, ఎన్.నర్సింలు, గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న శాంతినికేతన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## - భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా అధ్యక్షులు డిమాండ్



**టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న శాంతినికేతన్ పాఠశాల అనుమతి లేకుండానే వసతి గృహాన్ని నడుపుతు ఐ ఐ టి, జె ఈ ఈ తదితర తరగతులు నడుపుతున్న శాంతినికేతన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న కార్పొరేట్ పాఠశాల శాంతినికేతన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. ఐ ఐ టి, జె ఈ ఈ తదితర పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. ఫీజుల నిర్ణహించే (గవర్నింగ్ బాడీ) కమిటీ లేకుండానే ఇష్టానుసారంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు పట్టించుకొని విద్యను వ్యాపారం చేస్తున్న శాంతినికేతన్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బుల్లెట్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024


## ప్రభుత్వ సలహాదారు చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా బహుజన టీచర్స్ అసోసియేషన్ బిటిఏ డైరీ,క్యాలెండర్లను బుదవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిటిఏ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, బిటిఏ రాష్ట్ర కార్యదర్శి జంగం శ్రీశైలం, బీటీఏ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ సాయి మోర్య, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





మండల పరిధిలోని నాగులవంచ పంచాయతీలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల విస్తరణ అధికారి అయిన మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు జరిగినాయి. బస్టాండ్, కాలేజీ, ఉన్నత పాఠశాల ,గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మురికి నీటిలో ఉన్న చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జయశ్రీ, పంచాయతీ సిబ్బంది నరేష్, పద్మ ,భాష, కొండలు,గోపి బుచ్చిబాబు, యశోద, పుష్ప పని రాజు , గోపి , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేని ని పరామర్శించిన నాగులవంచ సిపిఎం పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత ఆరోగ్యంతో తిరిగి మరల ప్రజాసమస్యలపై మాట్లాడ టానికి ఖమ్మం సిపిఎం పార్టీ కార్యాలయానికి వచ్చిన నాగులవంచ సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ ఆలస్యం రవి,సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తోట కూర వెంకట నరసయ్య, కొండల రావు, వీరభద్రంని ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకుని పరామర్శించారు.

## మరుగున పడిన కళ ప్రత్యక్షమైన వేళ




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో 30 సంవత్సరాల క్రితం పగటి వేషగాళ్ళు రోజుకొక వేషం మారుస్తూ పది రోజుల ఉండి , 11వ రోజు నుంచి గ్రామంలో ఇల్లు, ఇల్లు తిరిగి అడుక్కునేవారు. అటువంటి పగటివేషగాళ్లు మరల 30 సంవత్సరాల తర్వాత సోమ వారం నాగులవంచ గ్రామంలో ప్రత్యక్షమయ్యారు.గ్రామస్తులు వారిని చాలా ఆప్యాయంగా చూస్తున్నారు. మరుగున పడిన కళ ను గుర్తు చేసుకుంటున్నారు . గ్రామంలోని ఎస్ ఎస్సి కోటర్స్ ఏరియాలో తిరుగుతున్న పగటివేషగాలను గ్రామస్తులు చిలువేరు సైదులు ,తోట కూర నాగేశ్వరావు తదితరులు వారిని ప్రోత్సహించి గత కళలను గుర్తు చేసు కుంటున్నారు. పగటి వేషగాడు కూడా రోజుకు ఒక విచిత్ర వేషంతో గ్రామస్తులకు కనపడుతున్నారు.

# నదీ జలాలపై శాస్త్రీయ పరిష్కారం అవసరం

**కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత సరికాదు..**

**రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్రం కొట్లాటలు**

**ఆర్నెళ్లలో ప్రభుత్వం కూలుతుందనే శాపనార్థాలు తగవు**

**తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదు...**

**ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లానో అంత త్వరగా రికవరీ**

**విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**




టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

నదీ జలాల సమస్యపై శాస్త్రీయ పరిష్కారం అవసరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆంధ్రా, తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల సమస్య ద్వారా కేంద్రం లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కృష్ణా నదిపై ప్రాజెక్టులను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. ఆర్నెళ్లలో ప్రభుత్వం కూలుతుందని బీఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలను తమ్మినేని ఖండిరచారు. అస్వస్థత నుంచి బయటపడిన తర్వాత తొలిసారి బుధవారం ఖమ్మం వచ్చిన వీరభద్రానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం వద్ద ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదని సీపీఐ(ఎం) సిద్ధాంతం అన్నారు. కేంద్రం లిటికేషన్స్ సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ ఆ హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని తరలించే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య తగవులు పెడుతోందని ఆరోపించారు. దేశం మొత్తానికి ఒకే ఎన్నిక ఉండాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కేంద్రం కమిటీ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో భాగమే తప్ప మరొకటి కాదన్నారు.ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి అవలంబిస్తోందన్నారు. కేరళలో కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా గురువారం జరిగే ఆందోళనకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు ఇచ్చిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక , మతతత్వ, అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలు, కార్మికవర్గం అసంతృప్తి, మైనార్టీలను లేకుండా చేసే ధోరణిపై బీజేపీ దృష్టి సారించిందన్నారు. రామాలయం నిర్మాణంతో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఇప్పటికీ 9 సార్లు కూటమిలు మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైఖరిని దేశ ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. జాతీయంగా ఇండియా కూటమి మధ్య వైరుధ్యాలు తగ్గించి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు. అహంకార ధోరణితోనే బీఆర్ఎస్ ఓటమి...బీఆర్ఎస్ అప్రజాస్వామిక, అహంకార ధోరణిని సీపీఐ(ఎం) నిరసించిందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల్లో రెండిరటిని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ పార్టీ స్వాగతించిందన్నారు. అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కేసీఆర్ ఓటమి తప్ప కాంగ్రెస్ విజయం కాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందనే బీఆర్ఎస్ శాపనార్థాలు సరికాదని తమ్మినేని అన్నారు. ధరణి భూ సమస్యలు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తమ్మినేని కోరారు.పాలేరు పాతకాలువకు నీరివ్వాల్సిందే...పాలేరు పాతకాలువ ఆయకట్టు పరిధిలో 14,500 ఎకరాలుండగా దానిలో 7వేల ఎకరాల్లో యాసంగి వరి, చెరకు తదితర పంటలు సాగయ్యాయని వీటికి నీరు ఇచ్చేలా ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సాగు, తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను ఆరోగ్యం ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లిందో అంత త్వరగా కోలుకున్నానని, ప్రస్తుతం తన ఆరోగ్యం గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పారు. అంతకుముందు తమ్మినేనికి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేష్, బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 7 నుండి 11 వరకు 5 రోజులపాటు తీర్థాల జాతర జరుగనున్నట్లు తెలిపారు. సుమారు 5 నుండి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉ ందన్నారు. గతం కంటే గొప్పగా జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోను ఉన్నట్లు, అదనంగా అవసరానికి త్రాగునీరు నిల్వచేస్తామన్నారు. త్రాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు. లీకేజీలు నియంత్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్ డ్యామ్ నుండి పంపే ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసీ నుండి 28 బస్సులు నడుపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సులు, ట్రిప్పులు పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, పెద్ద పెద్ద మొక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గొల్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి, ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కళ్యాణమండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని ఆయన అన్నారు. 90కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నదికి కరకట్ట వదిలి, డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, రూరల్ ఎసిపి బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని రెవిన్యూ శాఖ

**మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏఐటీయూసీ వినతి**




టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

గత 16 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణా రెండవ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్న వీరి మాత్రం మారటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిదులకు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేకపోయారన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం 16వ తేదీ నుండి సెప్టెంబర్ ఒకటవ తేదీ వరకు సమ్మె చేస్తే ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం కొరకు విడుదల చేసిన జీవో నెంబర్ 16 లో కూడా వీళ్ళను చేర్చలేదని, మేము చేర్చాలని విన్నవించిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనైనా వీరి సమస్యలు పరిష్కారం కావాలని వారు కాంక్షించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అందజేయగా నా ఆడబిడ్డలు చల్లగా ఉ ండాలని తాను కోరుకున్నట్లు ప్రభుత్వం ఏర్పడి ఎన్నో రోజులు కాలేదని కొన్ని రోజుల తర్వాత తానే స్వయంగా యూనియన్ నాయకులకు కబురు పంపుతామని తెలిపారని ఆయన అన్నారు. జీతాల విషయమై ప్రస్తావించగా ఇకనుండి రెగ్యులర్ ఎంప్లాయిస్ తో పాటు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జీతాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు రెగ్యులర్ అవుతారన్న ఆశ తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, రెండో ఏఎన్ఎం నాయకురాలు ఎం. నాగమణి, ఏ. శైలజ, పి. భవాని, ఉమా, తమ్మిశెట్టి నాగమణి, బైరోజు శైలజ, పద్మావతి, లక్ష్మి ప్రసన్నా, రహీమ్ భీ, కావ్య, శారదా, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కె.అజయ్‌కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

సాంప్రదాయ కులవృత్తులను లాభదాయకంగా మార్చడం వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద కులవృత్తి, చేతివృత్తి కళాకారుల సంక్షేమానికై అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కె.అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరం టిటిడిసి సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, మంగళి, రజక, వడ్డెర, ఔసలి, కంసాలి, దర్జీ వంటి చేతివృత్తుల పై ఆధారపడి జీవించేవారంతా ఈ పథకం ఆర్థికసాయానికి అర్హులన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో సీఎస్సీ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. అవగాహన సదస్సులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీమతి జ్యోతి పాల్గొని జ్యోతి ప్రజ్వలం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్దిదారునికి మొదటి విడతలో రూ.లక్ష రూపాయలు రుణం మంజూరు ఉంటుందని, నిర్ణీత వ్యవధిలో చెల్లించిన వారికి తిరిగి రూ.2 లక్షల రూపాయలు రుణం అందించడం జరుగుతుందన్నారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ బాలానగర్ డిఎఫ్ఓ శివ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం యొక్క ప్రాముఖ్యత మరియు పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు లబ్దిదారులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే విధానం గురించి చేతి వృతదారులకు కళాకారులకు అవగాహన కల్పించడం కార్యక్రమంయొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.సమావేశం అనంతరం సదస్సులో పాల్గొన్నవారి సందేహాలను సంబంధిత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి 400 మంది కళాకారులు హాజరయ్యారు.శ్రీ కె. శివ రామ ప్రసాద్ అసిస్టెంట్ డ్కెరెక్టర్ మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పథకంపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. స్కీమ్‌లో నమోదు చేసుకోవడానికి దశలవారీ విధానాన్ని వివరించారు. ఈ సమావేశంలో ఎస్సీకార్పోరేషన్ ఈడి నవీన్, ఎల్‌డిఎం శ్రీనివాస రెడ్డి, కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ వెంగమ్మ, మున్సిపల్ అధికారి సుజాత, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-02-24)fFFg_times of varha main (13-2).qxd 2/8/2024 6:37 AM Page 5



## యూనివర్సిటీ హాస్టల్స్ లో జరిగిన ఆర్థిక అవకతవకలను నిజనిర్ధారణ తేల్చాలి

### ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు బానోత్ సాగర్ నాయక్, చౌదరపల్లి మహేష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా యూనివర్సిటీలోని హాస్టల్లో ఆర్థిక అవకతవకలపై తక్షణ చర్యలు తీసుకోకుండా నామమాత్రపు కమిటీలు ఏర్పాటు చేసి నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అదేవిధంగా ఏర్పాటుచేసిన కమిటీలో కూడా పాలన వ్యవస్థ విద్యార్థులపై వివక్షత చూపడం జరిగిందని, కాబట్టి వీటన్నిటిని చూస్తూ మౌనం వహిస్తున్న రిజిస్ట్రార్ స్పందించకపోవడం పట్ల వారు సందేహం వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న మెస్ ఛార్జీలు అదనంగా యూనివర్సిటీలో ఉన్న యంత్రాంగం ఇష్టారాజ్యంగా విద్యార్థులపై అధికంగా ఫీజులు వసూలు చేస్తూ గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రిజిస్ట్రార్, యూనివర్సిటీ పాలకమండలి హాస్టల్ డిపాజిట్ బిల్లులో ఎస్సీ, ఎస్టీలకు 7వేలు, బిసి లకు 8వేలు, ఓసి లకు 12వేలు ఉందేదన్నారు. అటువంటి రిజర్వేషన్లను అమలు చేయకుండా అందరికీ 10వేలు డిపాజిట్ చేయించుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని విద్యార్థుల పక్షాన నిలబడి మేలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మీ పదవికి రాజీనామా చేసి వైదొలగల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు అభినయ్, రము, రవి, బాలాజీ, పావని, పవిత్ర, దివ్య, నందిని, రుచిత, క్రాంతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలకు వ్యాధి నిరోధక మందులు అందించాలి

### హెల్త్ సూపర్వైజర్లు, కృష్ణారావు, పండరీబాయి.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పిల్లలకు వ్యాధి నిరోధం మందులు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని హెల్త్ సూపర్వైజర్లు కృష్ణారావు, పండరీబాయి తెలిపారు .వారు మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకి కాల నిర్ణయ పట్టిక ప్రకారం ఎప్పటికప్పుడు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని వారు తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎం. సుధాకర్ పిలుపునిచ్చారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ కళాశాలలో "విద్యా రంగ సమస్యలు - కర్తవ్యాలు" అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సమావేశానికి పిడిఎస్యు నగర అధ్యక్షుడు ఎస్కే అషూర్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా హాజరైన మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ అకాడమిక్ చదువులతోపాటు సమాజాన్ని కూడా అర్థం చేసుకోవాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రశ్నిస్తేనే సమాజ మార్పు జరుగుతుందన్నారు. ప్రశ్న లేకపోతే నియంతృత్వం పెరుగుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి బడుగు బలహీన వర్గాలకు ఉచిత నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన పోరాటాల్లో విద్యార్థులే అగ్రభాగాన ఉన్నారన్నారు. భగత్ సింగ్, జార్జిరెడ్డి, జంపాల, రంగవల్లి, శ్రీపాద, శ్రీహరిల పోరాటాల స్ఫూర్తిని కొనసాగిస్తూ నేటి విద్యార్థులు ఉద్యమాలలో ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. ఇంగ్లీష్ హెచ్.ఓ.డి డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రగతిశీలంగా ఆలోచించాలన్నారు. తమ చదువులు చదువుతూనే, సమాజాన్ని చదవాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడంలో విద్యార్థులే ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్, మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా కేజీ నుంచి పీజీ వరకు ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సెమినార్ అనంతరం పిడిఎస్యు ప్రభుత్వ గిరిరాజ్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తుల నృత్యాలతో పసుపు కుంకుమలతో గద్దె మీదకి ఎక్కిన సమ్మక్క సారక్క



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

నాయుడుపేట సుతారి బజార్ నందు జయమ్మ , మంగయ్య ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క జాతరలో ముందుగా ఏ విధంగా జరుగుతుందో అదే విధంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివశక్తుల నృత్యాలతో , డీజే సౌండ్ తో , డప్పు వాయిద్యాలతో , గ్రామస్తుల ఆట పాటలతో , మహిళలు బోనాలు ఎత్తుకొని పసుపు కుంకుమలతో వెంకీ స్వామి చౌదరి ఇంటి దగ్గర ఉన్న గద్దెలపై వనదేవతలను నిల్చోపెట్టారు. సమ్మక్క సారక్కను మేడారం నుండి ఏ విధంగా తీసుకొస్తారో అదేవిధంగా గద్దెల మీదకు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పండితాపురం శ్రీను చౌదరి స్వామి , యజ్ఞాపురం లక్ష్మి నరసయ్య స్వామి పెద్దమనిషి , చిలకోడి పేట మహి స్వామి , తాటిపూడి రాజా స్వామి , నిత్య , దుర్గ , వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేయాన్స్ హెూటల్ మేనేజ్మెంట్ లో 100% ప్లేస్మెంట్




గ్రామీణ విద్యార్థుల కోసమే రేయాన్స్ హెూటల్ మేనేజ్మెంట్
ప్రారంభోత్సవానికి హాజరవుతున్న
వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్ ఇన్ హిస్టరీ - ది గ్రేట్ ఖలీ
విలేకరుల సమావేశంలో డైరెక్టర్ మహేందర్, హెచ్ఓడి జగన్ అనుప

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కౌన్సిల్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించినట్లు రేయాన్స్ హెూటల్ మేనేజ్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జగన్ అనుప, డైరెక్టర్ మహేందర్ గడ్డం అన్నారు. ఈనెల 8న ప్రారంభోత్సవం చేయనున్న రియాన్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ ప్రారంభోత్సవానికి సంబంధించి బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ది గ్రేట్ ఖలీ (వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్ ఇన్ హిస్టరీ), గౌరవ అతిథిగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హాజరవుతున్నారని అన్నారు. నిజామాబాద్ లో 10వ తరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులు వన్ ఇయర్ డిప్లమా కోర్సులో అడ్మిషన్ తీసుకోవచ్చని, అతి తక్కువ ఫీజుతో 100 శాతం ప్లేస్మెంట్ కల్పిస్తూ ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ హెూటల్ మేనేజ్మెంట్ లోని కోర్సు నాలుగు విభాగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, సగటున 1000 ఖాళీలు ఉంటే 500 మంది మాత్రమే ప్రతి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులకు హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, లాంటి మహానగరాలలో అవకాశాలు మెండుగా ఉన్నాయని, గల్ఫ్, అబ్రాడ్ లాంటి దేశాలలో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా స్థానికంగా ఉద్యోగం చేయవలసిన వారు సైతం అలాంటి అవకాశాలను శాతం తమ కాలేజ్ మేనేజ్మెంట్ ద్వారా అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కోర్సు 6 నెలల పాటు థియరీ తరగతులు, 6 నెలల పాటు ప్రాక్టికల్స్ ఉంటాయని, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేయాన్స్ కళాశాల ఇంచార్జీ కిషోర్ పాల్గొన్నారు.

## తమ ట్రస్టు ద్వారా పాఠశాలకు మౌలిక వసతులను కల్పిస్తాం

### పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో
### గెలిపించుకొని మోడీకి బహుమతిగా ఇస్తాం
### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు, కుర్చీలు, ఫ్యాన్లు, తదితర మౌలిక వసతుల కొరత ఉందని, ఈ కొరతను తన ట్రస్టు ద్వారా తీరుస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గావ్ చలో అభియాన్ లో భాగంగా ఇందూర్ పట్టణం దుబ్బ మండలంలో 38 డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గావ్ చలో అభియాన్ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట దుబ్బ హై స్కూల్ సందర్శించారు. పాఠశాలలోని మౌలిక సౌకర్యలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో బెంచీలు, ఫాన్స్, టాయిలెట్స్ సమస్యలు ఉన్నాయని విద్యార్థులు తెలుపగా ఎమ్మెల్యే స్పందిస్తూ తన ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో బెంచీలు, ఫాన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల సమస్యల పై ఇంచార్జి మినిస్టర్ తో మాట్లాడి నియోజకవర్గ నిధుల ద్వారా వాటిని త్వరతగతిన పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్ లో ఏలమ్మ దేవాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి దర్శించుకోని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దళిత బస్తిలో కులపెద్ద గంగయ్య ఇంట్లో తేనిటీ విందులో పాల్గొని బస్తి పెద్దలతో మాట్లాడి కాలనిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక బిజెపి నాయకులతో సమావేశామై కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం తీసుకొచ్చిన అనేక పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అర్బన్ నుంచి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని, లక్ష ఓట్లు టార్గెట్ గా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ఇందూర్ పార్లమెంట్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉప అధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు గడ్డం రాజు, కార్పొరేటర్ ప్రవళిక శ్రీధర్, బీజేపీ నాయకులు రంజిత్, భాస్కర్ శివునూరి, బట్టికిరి ఆనంద్, చింతకాయల రాజేందర్, గట్ల గంగాధర్, రామడుగు భగత్, కార్యకర్తలు, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ 126వ జయంతిని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మోర్చా జిల్లా అధ్యక్షుడు బీ. ఆర్. శివ ప్రసాద్ అధ్యక్షతన రమాబాయి అంబెద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ రమాబాయి చేసిన త్యాగం ఎంతో గొప్పది అని అన్నారు. రమాబాయి అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాధించిన ఎన్నో విజయాల్లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు రమాబాయి అందించిన సహకారం ఈ దేశ భవిష్యత్తును మార్చిందని జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి నక్క రాజేశ్వర్, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, మేరపాటి ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు పీసరి ప్రతాప్, జిల్లా కార్యదర్శి రాహుల్, మోర్చా జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇడి కేసులో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

(మొదటి పేజీ తరువాయి)..

హాజరుకావాలంటూ కేజీవ్రాల్‌కు సమన్లు జారీ చేసింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. కోర్టు ఆదేశాలను అధ్యయనం చేస్తున్నామని, చట్ట ప్రకారం చర్చలు తీసుకుంటామని తెలిపింది. చట్టవిరుద్ధంగా ఈడీ ఇచ్చిన ఆదేశాలను కోర్టుకు వివరిస్తామని తెలిపింది. కాగా, అరవింద్ కేజీవ్రాల్ ఇంతవరకూ ఐదుసార్లు ఈడీ సమన్లు ఇచ్చినా గైర్హాజరయ్యారు. 2023 నవంబర్ 2, 2023 డిసెంబర్ 22, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ ఈ సమన్లు ఇచ్చింది. కేజీవ్రాల్ గైర్హాజరుపై రౌస్ ఎవెన్యూ కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా ఆ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేజీవ్రాల్‌కు తాజా సమన్లు పంపారు. రౌస్ అవెన్యూ కోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో కేజీవ్రాల్ ముందు రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి...

### రమాబాయి అంబేద్కర్ కు నివాళులర్పించిన భీమ్ సైనిక్ యూత్....




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం ఖండ్గావ్ గ్రామంలో భీమ్ సైనిక్ యూత్ ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రమాబాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బీఆర్.అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎంతో కీలకమని, అంబేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే ఆరోగ్యం బాగాలేని సమయంలోనూ అంబేద్కర్ చదువుకు డబ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి ఆమె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, భీమ్ రావ్, చంద్రకాంత్, గంగాధర్, శ్రీకాంత్, నాగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర శివాలయం జన్మదిన వేడుకలు...

### జన్మదిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి....



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయం జన్మదిన వేడుకలకు భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ బీర్కూర్ శంకర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 9న స్వామి వారి 65 వ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9న ఆలయానికి తరలివచ్చే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం

TIMES OF VARTHA (08-02-24)fFFg_times of varha main (13-2).qxd 2/8/2024 6:37 AM Page 6


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024


# తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించాలి

**ఈ బడ్జెట్ నుంచే బీసీలకే రూ. 20 వేల కోట్లు కేటాయించాలి**

**అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం 12న మహాధర్నా**

**వికారాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను మొదలుపెట్టాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే స్థానిక సంస్థల్లో దాదాపు 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బ్రిటీష్ హయాంలో 1931లో చివరి సారి కులగణన జరిగిందని, అప్పుడు 4300పైగా బీసీ కులాలు ఉన్నాయని తేలిందని ప్రస్తావించారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం దేశంలో కేవలం దాదాపు 2400 బీసీ కులాలు ఉన్నాయని అంటున్నాయని, బీసీ కులాల సంఖ్యపైనే స్పష్టత లేక అయోమయ పరిస్థితుల నేపథ్యంలో కులగణన చాలా అవసరమని నొక్కి చెప్పారు. అదేవిధంగా బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024-25 బడ్జెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. లేదంటే బీసీలు ఈ ఏడాది రూ. 20 వేల కోట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేసి సాధించినప్పుడు దళిత సంఘాలు సంతోషించాయని, ఇప్పుడు కూడా పూలే విగ్రహ ప్రతిష్టాపన సాధన కోసం అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని అల్టిమేటం జారీ చేశారు. పూలే విగ్రహ సాధన కోసం ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహించబోతున్నామని, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నాయని లేవనెత్తారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు. వెనుకబడిన వర్గాలు కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ. 26 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ. 5 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. భారత జాగృతిగా అనేక పోరాటాలు..భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి బతుకమ్మకు రాష్ట్ర హోదా, నిరాహార దీక్ష చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సాధించామని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 20 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించేలా చేశామని, దేశవ్యాప్తంగా మహిళా బిల్లుపై చర్చకు ప్రేరేపించామని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకు కోటా ఇవ్వాలని కూడా పోరాటం చేశామని వివరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, ఏల్చల దత్తాత్రయ, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే ధన్పాల్ మద్దతు కోరిన భారత జాగృతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సమాజంలో అణగారిన వారి పట్ల మరియు మహిళల పట్ల ఉన్న వివక్షకు చరమగీతం పాడిన మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ పెట్టలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న డిమాండ్ కు తమవంతు సహాయ సహకారాలు అందించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ జాగృతి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు.జాగృతి అధ్యక్షుడు అవంతి రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.మహాత్మా జ్యోతిబా పులే లాంటి గొప్ప వ్యక్తి ఆలోచనలు సమాజానికి అందాలని, అదే విధంగా సమానత్వ స్పూర్తిని అనునిత్యం చట్ట సభల్లో స్మృతి పథంలో నిలిపే సదుద్దేశ్యంతో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటు కూడ అసెంబ్లీలో జరగడం అవసరం అని కల్వకుంట్ల కవిత ఆకాంక్షిస్తున్నారన్నారు. దీనికి అందరి సహకారం అవసరం అని అర్బన్ ఎమ్మెల్యేను కలిసి మద్దతు కోరినామని అని భారత జాగృతి అధ్యక్షుడు అవంతి రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీ నారాయణ భరద్వాజ, నరాల సుధాకర్, పులి జైపాల్, సాయికృష్ణ, సుకుమార్, కొయ్యాడ శంకర్ పాల్గొన్నారు.

## ఆర్ డి సి పరేడ్ లో పాలిటెక్నిక్ విద్యార్థి ఆకాంక్షకు బెస్ట్ కెడెట్ అవార్డు

**ఘనంగా సన్మానించిన ప్రిన్సిపల్ శ్రీరామ్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఢిల్లీలో నిర్వహించే ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే పరేడ్ లో నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఆకాంక్ష బోస్లే బెస్ట్ కెడేట్ కటగిరిలో సిల్వర్ మెడల్ సాధించారు. 2024 సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సి ఎస్ ఈ థర్డ్ ఇయర్ చదువుతున్న ఆకాంక్ష అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా ప్రిన్సిపల్ శ్రీరామ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆకాంక్షను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను ఎన్సిసి లో తీర్చిదిద్దుతున్న ఎన్సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ కే. గోపాల్ నాయక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ భవనానికి రెండు లక్షల నిధులు.. ఎమ్మెల్యే ధన్పాల్

**ఎమ్మెల్యేను సన్మానించిన ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ బిల్డింగ్ ఎల్లమ్మ గుట్టలో ఏర్పాటు చేసిన కార్యక్రంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన క్యాలెండర్, డైరీ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రాథమిక చికిత్స చేస్తూ ప్రజలు కాపాడే వైద్యులు దేవునితో సమానం అని, ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందించే పి ఎం పి లను కొనియాడారు. ఎల్లవేళలా వారికీ అండగా ఉంటానని, అలాగే అసోసియేషన్ భవన నిర్మాణానికి 2 లక్షల ఆర్థిక సహాయం కూడా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్గం మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి, పోషాద్రి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, భాస్కర్ శివునూరి, బట్టికిరి ఆనంద్, చింతకాయల రాజేందర్, గట్ల గంగాధర్, రామడుగు భగత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట మెదక్






మెదక్ జిల్లా నార్సింగ్ మండలం సంకాపూర్ అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అటవీ శాఖ అధికార ంలు స్వాధీనం ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. వల్లూరు నరేందర్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో అటవీ శాఖ అధికారులు పట్టుకుని రామాయంపేట అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రత్యేక పాలనలో గ్రామాల్లో జోరుగా పారిశుద్ధ్య పనులు

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి





ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 15వ తేదీవరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని,ముఖ్యంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దం పట్టేలా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.ఈ క్రమంలో గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు ముఖ్యంగా పారిశుధ్యం పైదృష్టి సారిస్తున్నారు. గ్రామాల్లో పెద్దఎత్తున శానిటేషన్ పనులు చేపడుతున్నారు. డ్రైనేజీలు,రోడ్లు, బస్ స్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రపరచారు. సర్పంచ్ ల పాలనలో కంటే ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జోరుగా శానిటేషన్, త్రాగునీటి పై పనులు కొనసాగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

## శ్రీలక్ష్మి నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం...



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 17నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరు కావాలని కోరుతూ ఆహ్వానం పలుకుతూ బుధవారం దేవాదాయ శాఖ అధికారులు ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు.దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సుప్రియ,ఆలయ ఈఓ వేణు,కార్యదర్శి రఘు ఆలయ అర్చకులు బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వగృహంలో కలిసి ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈసందర్భంగా వారు ఆయనను శాలువాతో సత్కరించారు.

## కష్టపడితేనే ప్రత్యేక గుర్తింపు

**ఒలంపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నరసయ్య**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

మనం ఎంచుకున్న రంగంలో కష్టపడితేనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల రాజారాం స్టేడియంలో ఖేలో ఇండియా విలువిద్య శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం పిల్లలతో కలిసి విలువిద్య శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో సహా కలిసి వారితో ఆడుతూ ప్రోత్సహించారు. ఈ విలువిద్యలో రాణించాలంటే ఎంతో కష్టపడి అంకితభావంతో సాధన చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారుడు, ఖేలో ఇండియా శిక్షకుడు మద్దుల మురళి, వై ఆర్ డేవిడ్, మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళంలో స్కూల్ విద్యార్థులు..

**సెలవు ఉన్నట్టా...లేనట్టా...**




టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఇటీవల తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం షబ్ -ఎ- మేరాజ్ ను పురస్కరించుకుని గురువారం నాటి ఐచ్ఛిక సెలవును సాదారణ సెలవుగా ప్రకటించినట్లు తెలిపిన నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో కొంత మేర గందరగోళం నెలకొంది.సెలవు దినంగా ప్రకటించినప్పటికీ విద్యాశాఖ నుండి ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు. దీంతో గురువారం సెలవు ఉంటుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. షబ్ -ఎ- మేరాజ్ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ సెలవుగా మార్చిన ఉత్తర్వులు.. తెలంగాణ లో కొంత మేరకు గందరగోళం కలిగించాయి. కాబట్టి గురువారం ఐచ్ఛిక సెలవుగానే పరిగణనలోకి తీసుకుని నడుచుకోవాలని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024



## చదరంగం పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర చెస్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ రవీందర్ లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 11న ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈపోటీలు నిర్వహించడం జరుగుతుందని, పోటీలో గెలుపొందిన విజేతలకు 5వేల రూపాయల నగదు బహుమతి అందజేయడంతో పాటు ఏజ్ గ్రూప్ నందు 9,11,13,15 సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు. పోటీలో పాల్గొనేందుకు సీనియర్లు 150 రూపాయలు, జూనియర్లు 100రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు చీఫ్ ఆర్బీటర్ అంబాలా కల్పనా సెల్ నెంబర్ 9030885774,8978146456 లను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి ఆదివారం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి నైపుణ్యం కలిగిన చదరంగం కీరకారులకు ఓపెనింగ్ లతో కూడిన ఆటను అలవర్చుకునే విధంగా జిల్లా ర్యాంకింగ్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు.

## బాల్క సుమన్ అహంకార పూరిత విధానాలు శోచనీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అహంకారపూరిత విధానాల తోనే గత శాసనసభ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ ప్రజలు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, బాల్క సుమన్ ను బొంద పెట్టారని, అయినా సుమన్ బుద్ధి తెచ్చుకోకుండా ఇంకా అహంకార పూరిత విధానాలు అవలంబించడం శోచనీయమని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు రాంశెట్టి నరేందర్, మిట్ట సూర్యనారాయణ తెలిపారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియాలోని కేకే 5గనిపై ఎమ్మెల్యే బాల్క సుమన్ అహంకార పూరిత విధాలను నిరసిస్తూ సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెంపుడు కుక్క అయిన బాల్క సుమన్ కుక్కలాగా అరుపులు అరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పు చూపిస్తూ, అనరాని మాటలు అనడం హేయమైన చర్య అని, ఇది అతని అహంకార ధోరణికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. ఇటువంటి చర్యల వలన బిఆర్ఎస్ పార్టీ, వారి నాయకత్వం ప్రజల్లో చులకన అవడం తప్ప ఒరిగేదేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూరు ఎమ్మెల్యేగా ఉండి, అభివృద్ధిని మరిచి, దోపిడికి పాల్పడి, చెన్నూరు నియోజకవర్గ సొత్తును కాజేసిన గజదొంగ అని విమర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి, ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డిని అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమానించినట్లేనని,వెంటనే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ వాక్యాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి శ్రేణులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నారని, వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు భీమరపు సదయ్య, హనుమాన్ల రాజేంద్రప్రసాద్, కృష్ణమోహన్, కొత్త తిరుపతి, రాజకుమార్, భూమయ్య, దేవేందర్, రమేష్ నాయక్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర విద్యుత్ ఏర్పాట్ల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:-



ఏరియాలోని ఆర్కే 1ఏ గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించు సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన విద్యుత్ ఏర్పాట్లను బుధవారం ఏరియా వర్క్ షాప్ డివైజిఎం నాయక్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతరకు వచ్చే కార్మికులు, ప్రజలు, భక్తుల సౌకర్యార్థం సింగరేణి యాజమాన్యం అన్ని వసతులను సమకూరుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి సిహెచ్బి శర్మ, వర్క్ షాప్ ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, టెండర్ల మజ్దూర్ లు పాల్గొన్నారు.

## మాక్లూర్‌లో ప్రత్యేక పారిశుద్ధకార్యక్రమం.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ గ్రామములో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర పంచాయతి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి,ఆదేనుశారం, ఈ నెల 7 వ తేదీ నుండి 15 వ తేదివరకు రాష్ట్రములోని అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాపరిషద్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు అధికారులతో కలిసి మాక్లూర్ బస్ స్టాండ్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ కార్యాక్రమం నిర్వహించారు. ఆయన చెత్తను శుభ్రపరిచి, జీపీ ట్రాక్టర్లో చెత్తనింపారు. కార్యక్రమములో ఈయనతోపాటు జిల్లా పంచాయతీధికారిని జయసుధ. మాక్లూర్ ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి.ఎంపీఓ తోపారం శ్రీనివార్ పంచాతి సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొన్నారు

# బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలి

### జిల్లా నుండి సుమన్ ని తరిమి కొడతాం

### మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకుడు నల్లాల ఓదెలు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు సరికావని, వెంటనే సుమన్ ని అరెస్టు చేయాలని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు నల్లాల ఓదెలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొదటిసారిగా బాల్క సుమన్ పెద్దపల్లి ఎంపీగా పోటీ చేసినప్పుడు పేదవాణి అని చెప్పుకొని,ప్రజల ఓట్లతో గెలిచిన బాల్క సుమన్ కు అనంతరం వేల కోట్లు సంపాదించుకున్నాడని, ఓటేసిన ప్రజల్ని వంచించాడని మండిపడ్డారు. ఈ ప్రాంతంలోని ఇసుక, బొగ్గు వంటి సహజ వనరులను అక్రమంగా తరలించుకుపోయి, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నాడని ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, సుమన్ అహంకారానికి అది నిదర్శనం అని తెలిపారు.చెన్నూరు ఎమ్మెల్యే గా ఐదేళ్లు, పెద్దపెల్లి ఎంపీ గా ఐదేళ్లు,మొత్తం 10 ఏళ్లలో సుమన్ ఎన్నో ఆస్తులు సంపాదించుకున్నాడన్నారు. 102 హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చకపోవడంతోనే ప్రజా అగ్రహానికి గురై, ప్రజలచే తిరస్కరించబడి, అధికారాన్ని కోల్పోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలు నెరవేర్చడం జరిగిందని, త్వరలో మరో రెండు గ్యారంటీలు నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన వారం అవుతామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానని, చెప్పు చూపించడం ప్రజాస్వామ్యంలో తగదని, రాబోయే రోజుల్లో చెన్నూరు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు చెప్పుతో సుమన్ ను కొట్టే రోజులు వస్తాయని, సుమన్ ను ఈ ప్రాంతంలో అడుగుపెట్టకుండా చెప్పులతో తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బాల్క సుమన్ కు ప్రజలు విలువ ఇవ్వడం లేదని, అధికారులు భయపడడం లేదని, ఆ ఒత్తిడిలోనే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని తెలిపారు. సుమన్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, ఎండి పాషా, పైడిమల్ల నర్సింగ్, నేరువట్ల శ్రీనివాస్,రాయబారపు కిరణ్,చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, ఎండి జావీద్ ఖాన్,శనిగరాపు సాగర్,లక్ష్మణ్,సరిత, రజిని,రాధా, సమత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యాదవ్ యూత్ అధ్యక్షుడిగా ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా భారత యాదవ సమితి జిల్లా యూత్ అధ్యక్షుడిగా మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. బుధవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు గొర్ర తిరుపతి యాదవ్ లు అనిల్ కుమార్ యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదవులు ఏల్పుల అనిల్ కుమార్ ను శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, యాదవులకు ఎస్ఎస్టీ రిజర్వేషన్ ను పునరుద్ధరించాలని,యూత్ అధ్యక్షుడుగా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని సతీష్, ఎలవేని గంగన్న, ముస్కె రవికిరణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ నటుడి అవార్డు కైవసం చేసుకున్న చిరు తేజ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన ఇప్ప చిరుతేజ్ సినిమా నటుడిగా, సినీ రంగంలో రాణిస్తూ, తన కళ ప్రతిభను ప్రదర్శిస్తుండగా, అతని లోని కళాకారుని గుర్తించి, చిరు తేజ్ ను ఉత్తమ నటుడి అవార్డుతో సత్కరించారు. బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవా కళా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురస్కారాలు-2024లో చిరుతేజ్ కు నిర్వాహకులు ఉత్తమ నటుడి అవార్డును అందించి, ఘనంగా సన్మానించారు. చిరు తేజ్ కు అవార్డును ప్రముఖ సినీ డాన్స్ కొరియోగ్రాఫర్ ఆట మల్లేష్, జబర్దస్త్ ఫేమ్ వెంకీ మంకీ, తెలంగాణ ధూంధాం కళాకారుడు అంతడపుల నాగరాజ్, సీనియర్ డాన్స్ మాస్టర్ ఉప్పులేటి నరేష్ లు అందజేయగా, ఈ కార్యక్రమానికి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చిరుతేజ్ మాట్లాడుతూ, ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. తనలోని ప్రతిభను గుర్తించి తనను సత్కరించిన బిట్ బిట్ డాన్స్ అకాడమీకి, కొరియోగ్రాఫర్ పులిపాక దేవేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నతనం నుండి తనకు కళలంటే చాలా మక్కువని, కళలతో ప్రజలను సంతోష పరచడం తోపాటు వారి అభిమానాన్ని, ప్రేమ ను పొందవచ్చునన్నారు. కళలను నమ్ముకుని ఎంతోమంది కళాకారులు తమ కుటుంబాలను వదిలి బతుకుతున్నారని, ప్రతి ఒక్క కళాకారునికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తుమ్మల విజయ్, వీర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు అనుకూలంగా ప్రత్యేక అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించగా, వారు గ్రామ పంచాయతీలలో నిర్వహించే సమావేశాలకు గతంలో మాదిరి కేవలం బిఆర్ఎస్ నాయకులను మాత్రమే ఆహ్వానిస్తూ, ఒంట్టెదు పోకడలు పోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ ప్రకటనలో ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక సమావేశాలకు ఏ పార్టీకి ప్రాధాన్యం లేకుండా గ్రామంలోని గ్రామస్తులను, పెద్ద మనుషులను ఆహ్వానించాల్సి ఉండగా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయతీలలో ప్రత్యేక సమావేశాలు ఏ పార్టీకి సంబంధం లేకుండా నిర్వహించి, గ్రామంలోని సమస్యలను చర్చించి, అభివృద్ధి తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల ఈ విషయంలో కలగజేసుకుని ప్రత్యేక అధికారులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

### బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధికార ప్రతినిధిలక్ష్మణ్నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గుగులోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఈ నెల 15వ తారీఖున సేవలాల్ జయంతిని పురస్కరించుకొని అన్ని గ్రామపంచాయతీలో వేడుకలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి అధికారికంగా నిర్వహించాలని కోరడం జరిగింది.డిమాండ్స్ గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఫిబ్రవరి 15 నాడు సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. అలాగే బంజారాలు నివసించిన ప్రాంతం బంజారాహిల్స్ ప్రాంతంలో శ్రీ. సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 108 అడుగుల విగ్రహాన్ని నిర్మించి ఆయన స్మృతివనం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి జిల్లా క్లస్టర్ కి కోటి రూపాయలు కేటాయించి జిల్లా, మండల వ్యాప్తంగా సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించాలి వారు కోరుకున్నారు.

## గ్రామసభలు నిర్వహించిన ప్రత్యేక అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

గ్రామపంచాయతీలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా అధికారులు ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లోని వాడలు తిరిగి, పారిశుద్ధ్య, మంచినీటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు రోజు వారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీఓ పి శశికళ, ఎంపీపీ బి బీరయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిల్ పెట్ ప్రత్యేక అధికారి పి మనోజ్ కుమార్, అందుగులపేట ప్రత్యేక అధికారి పీ శశికళ, బొక్కలగుట్ట ప్రత్యేక అధికారి ఏ సుమన్ కుమార్, చిర్రకుంట ప్రత్యేక అధికారి ఏ రాజశేఖర్, మామిడి గట్టు ప్రత్యేక అధికారి ఎంఏ వసీం, పొన్నారం ప్రత్యేక అధికారి ఏ సునీత, పులిమడుగు ప్రత్యేక అధికారి కే చంద్రశేఖర్, సారంగపెల్లి ప్రత్యేక అధికారి సిహెచ్ రమ్య, శంకర్ పల్లి ప్రత్యేక అధికారి డి రాజేశం, వెంకటాపూర్ ప్రత్యేక అధికారి బి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మహిళ సీనియర్ నాయకురాలు రమణమ్మ మాతృమూర్తి మరణం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



నూతనకల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకురాలు రమణమ్మ గారి మాతృమూర్తి మరణించినందున తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి నాయకత్వంలో మహిళజాతీయ అధ్యక్షురాలు ఆకారపు రుక్కమ్మ గారు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ గంటా సుదర్శన్ మాదిగ ఎల్బీనగర్ ఇంచార్జ్ కూరపాటి%జ% జగదీష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ జిల్లా నాయకులు స్వామి రమణమ్మ గారి మాతృమూర్తికి ఎమ్మార్పీఎస్ పక్షాన ప్రగాడప్ప సంతాప నివాళులర్పిస్తూ.. మాదిగ మహిళలు సానుభూతిపరులు పాల్గొన్నారు.. ఆర్థిక సహాయ సహకారాలు అందించినారు

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని,నిధుల మంజూరు ఇంచార్జ్ మంత్రి ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి, వినతిపత్రాన్ని అందించారు అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024
8

# వేడుకగా కార్మెల్ వజ్రోత్సవం

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



పట్టణంలోని కార్మెల్ విద్యాసంస్థలు 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం వేడుకగా వజ్రోత్సావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను యాజమాన్యం అత్యంత సుందరంగా, విద్యుత్ దీప కాంతులతో నయానందకరంగా అలంక రించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు, కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పాఠశాల అభివృద్ధి కారకులు ఫాదర్ థామస్ నిలియన్, పలువురు బిషప్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథు లు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, 60 సంవత్సరాలుగా కార్మిల్ విద్య సంస్థలు దినదినా భివృద్ధి చెందుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా, క్రమశిక్షణతో విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫీజుల కన్నా విద్యా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్మెల్ అధ్యాపక బృందం అంకిత భావంతో పనిచేస్తూ, అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయని వివరించారు. ఇన్ని సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ జెవిఆర్ రెక్స్ సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయి కాలనీ ఫేస్ - 2లో

# నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభించిన కళ్లెం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి బుధవారం డివిజన్ లోని సాయి కాలనీ ఫేస్-2 లో నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళల వారి సహాయ సహకారాలు ఉ ంటాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లోకాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టచ్ ఆసుపత్రిలో అత్యాధునిక గుండె చికిత్స

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రిలో ప్రప్రధమంగా అత్యాధునిక ఇంట్రవాస్క్యూలర్ ఆప్టిక ల్ కొహెరెన్స్ టోమోగ్రఫీ (ఓసిటి) అనే పద్ధతిలో గుండె చికిత్స (ఆంజియోప్లాస్టీ) చేయడం జరిగింది. టచ్ ఆసుపత్రిలో అత్యంత అనుభవజ్ఞులైన డాక్టర్ రమేష్ రాథోడ్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ ఈ టెక్నిక్ ద్వారా ఇద్దరు హృద్రోగులకు స్టెంటులను విజయవం తంగా అమర్చారు. ప్రపంచంలో లాంచ్ అయినా మూడు సంవత్సరాలలోనే ఇటువంటి అత్యాధునిక పద్ధతి జిల్లాలోకి తీసుకురావడం జరిగిందని,దీంతో జిల్లా ప్రజలకు ఎంతో ఉ పయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు తమ గుండె సంబంధిత సమస్యలకోసమై టచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోగలరని కోరారు. తెలంగాణాలో హైదరాబాద్ తరవాత ఈ పద్ధతిలో స్టెంట్ వేసే విధాన మంచిర్యాల లో మొదటిసారి అందుబాటులోకి రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. పాత పద్ధతిలో అయితే, రోగికి డై ఇంజెక్ట్ చేసి, పూడుకుపోయిన రక్తనాళాలను గుర్తించి, ఎక్కడ స్టెంట్ వేయాలో టీవీలో చూసి వేసేవారని, ఓసిటి పద్ధతిలో డై అవసరం లేకుండా, క్యాథెటర్ ద్వారా అతిచిన్న 360 డిగ్రీ కెమెరా పంపి, 3-డి వ్యూ ద్వారా రక్తనాళాలంలో ఎక్కడ ఎక్కడ పూడిక ఉంది, పేరుకుపోయినది ఎటువంటి పదార్థమో, పూడిక ఎంత పెద్దదిగా ఉంది, ఎటువంటి స్టెంట్ వాడాలి, రక్తనాళాల యొక్క వ్యాసం ఇతరాత్ర వంటి ఖచ్చితమైన సమాచారంతో స్టెంట్ ను అమర్చడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ధోకా లేదు

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ పాలన ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుబంధు ఆగిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే రూ.15వేలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఉన్న రూ.10 వేలు పోయింది.. వేస్తామన్న రూ.15వేలకు కూడా దిక్కులేదని అన్నారు. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్దాలు చెబుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో భట్టిని నిలదీస్తే సమాధానం లేదని అన్నారు. గ్రామాల్లో ఎడాపెడా కరెంటు కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మోసాలు చేసిందని మండిపడ్డారు. హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఎగవేత, దాతవేట వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మి పథకం ఏమైందని హరీశ్‌రావు నిలదీశారు. మహాలక్ష్మి ఇవ్వకుండా ఆడబిడ్డలను ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో.. లేదో.. కరెంట్ కోతలు మొదలయ్యాయి.

# నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికులకు న్యాయం చేయడమే నా లక్ష్యం

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

**రవిసింగ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కార్మికుడు స్వామి నాయుడు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ ఇండస్ట్రి యల్ "శ్రీ రాణి బువ్వల్ ఇండస్ట్రీస్ మ్యానుఫ్యాక్చర్ ఆఫ్ ఫ్యాన్స్ ప్రైవేట్ లిమిటెడ్" సుభాష్ నగర్ కంపెనీలో స్వామి నాయుడు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరల రోజుల నుంచి కంపెనీలో పని చేసేవాడు కొన్ని అన్నివార్య కారణాలవల్ల వేరే పని ఉండటం వల్ల కంపెనీకి కొన్ని రోజులు రాలేకపోయాడు... కంపెనీ యజమాన్యంకి చెప్పకుండా డ్యూటీకి రాలేదని స్వామి నాయుడుని కంపెనీ నుంచి తీసేయడం జరిగింది... నవంబర్ నెల వేత్తనం 30వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిన యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన బంధువుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే కార్మిక నాయకుడు రవి సింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావాల్సిన నవంబర్ నెల వేతనం మొత్తం 30 వేల రూపాయలు ఇప్పించారు. వెంటనే కార్మికుడు స్వామి నాయుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి. మనోజ్ కుమార్. అనిల్ కుమార్. సుదర్శన్. జగన్ తదితరులు పాల్గొన్నారు..

# రుద్ర లావణ్య జ్ఞాపకార్థంగా అన్నదానం

# రుద్ర రామచంద్రు దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండలం గ్రామానికి చెందిన రుద్ర రామచంద్రపురం దంపతులు తన కూతురు లావణ్య స్వర్గస్తురాలు అయినది తనకు పిల్లలు లేని కారణంగా చౌటుప్పల్లో ఆమె జ్ఞాపకార్థం అనాధల పుణ్యక్షేత్రంలో 550 మంది అనాధలకు అన్నదానం చేసి తన కూతురు వారి గుండెల్లో ఎల్లప్పుడూ బతికి ఉండాలని ప్రతి సంవత్సరం ఎక్కడో ఒకచోట తనకు పిల్లలు లేరు కాబట్టి వారిలో తమ తమ కూతురిని చూసుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తున్నారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని తన జీవితాన్ని ప్రజల సేవకు గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధు లకు, బాలలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధువులు వృద్ధులు అనాధలు తన కుటుంబం వారు పాల్గొన్నారు

# సేవాలాల్ జీవితం పలువురికి ఆదర్శం

**డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండల కేంద్రంలో సేవాలాల్ 285వ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా సేవాలాల్ చిత్ర పటాలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కంటేస్టేడ్ క్యాండిడేట్ డాక్టర్ లకావత్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎల్. హెచ్. పీ.ఎస్,నాయకులు గుగులోత్ భీమా నాయక్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి అచరించిచూపారని తెలిపారు. బంజారాలు అనాడు రాజుల కాలం నుండి బ్రిటీష్‌కాలం వరకు అయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండే వారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బోదనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న గూడూరు మండల నాయకులు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుంటాం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



సింగరేణి సంస్థ ఉత్పత్తితోపాటు ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు చేపడుతుందని, అందులో భాగంగా రక్తదార శిబిరాలు ఏర్పాటు చేస్తూ తలసేమియా వ్యాధిగాస్తులను ఆదుకుంటుందని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రం (ఎంవిటీసీ)లో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన కార్మికులు, అప్రెంటిస్ కార్మికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఎంవిటీసీ మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తల సేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, ఎం వి టి సి ఓవర్ మెన్ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

# మోతె పిహెచ్‌సికి ముప్పై పడకల ఆస్పత్రి గా మార్చాలని

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ముప్పై పడకల ఆసుపత్రి గా మార్చి సిబ్బంది కొరతను తీర్చాలని ఎంపీపీ ముప్పాని ఆశా జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి లు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు ఉర్లుగొండ, రావిపహాడ్ గ్రామాల్లో ఉన్న సబ్ సెంటర్లను 20 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరినట్లు తెలిపారు. మండల కేంద్రానికి దూరంగా ఉన్న సబ్ సెంటర్ లను ఏర్పాటు చేస్తే సకాలంలో వైద్య సేవలు అందుతాయని వినతి పత్రం లో పేర్కొన్నారు. దాంతో పాటుగా ప్రతి గ్రామంలో ఉన్న సబ్ సెంటర్స్ కు సిబ్బంది కేటాయింపుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని వైద్యపరంగా మండలాల్లో సదుపాయాలు కల్పించాలని గత ప్రభుత్వంలో మంత్రులకు విన్నవించినా పరిష్కారం కాలేదని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని వినతిపత్రం లో పేర్కొన్నట్లు వారు తెలిపారు. మండలంలో ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ ఆసుపత్రి లో కార్పొ రేటు వైద్యం అందించే విధంగా కృషి చేయాలని కోరారు కనీస మౌలిక సదుపాయాలు సైతం కరువయ్యాయని గత ప్రభుత్వంలో చెప్పినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. వినతి పత్రం కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వైద్య పరంగా ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకో వాలని ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం మండలంలో నెలకొన్న పలు సమస్యలపై మంత్రితో చర్చించినట్లు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమం మోతె మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 65 కిలోల నల్ల బెల్లం పట్టిక పట్టివేత

**పోలీసులు ఒక లారీని ఆటోను స్వాధీనం చేసుకున్నారు**





టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

నూతనకల్ మండల పరిధిలోని గ్రామ శివారులో నల్ల బెల్లం తరలిస్తున్న లారీ ఆటోలను పోలీసులు పట్టుకొని ఆరుగురు పై కేసు నమోదు చేశారు ఈ సంఘటన బిక్కు మల్ల గ్రామ శివారులో చోటుచేసుకుందని ఎస్సై తెలిపారు వివరాల ప్రకారం పాత సూర్యాపేటకు చెందిన సుంకరు బోయిన లింగయ్య మరికొంత మందితో కలిసి అక్రమంగా నల్లబెల్లం పట్టికను అమ్ముతుండగా గ్రామాల్లో సారాయి తయారుచే దోదపడుతుందన్నారు గ్రామంలో బెల్లం సరఫరా చేయడం కోసం ఏపీ 29 టి ఏ 77 59 నెంబర్ గల లారీ బెల్లం పట్టికలను తీసుకొని బిక్కు మల్ల గ్రామ శివారులో గ్రామాలకు ఆటోలో తరలిస్తుండగా పోలీసులు దాడి చేశారు లారీ తో పాటు 8. యూఏ 935 అనే ఆటో లో 65 బెల్లం 10 కేజీల పట్టిక స్వాధీనంచేసుకున్నారు బెల్లం పట్టికతో పాటు లారీ ఆటోను సీ చేసి లింగయ్య తో పాటు గుండా శ్రీనివాస్ గా గుర్తించారు. పగ్గాలు తిరుపతి పాతులోతు రెడ్యా. పాతులోతు శ్రీకాంత్ పాతులోతు పంతులు పలువురుపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టుకు పంపడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ స్థానం

# రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డికి ఇవ్వాలి

**ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



భువనగిరి పార్లమెంటు స్థానాన్ని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డికి ఇవ్వాలని తుంగతుర్తి ఉ ద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలోనే సర్వో త్తమ రెడ్డికి భువనగిరి ఎంపీ స్థానాన్ని ఇస్తామని చెప్పి చివరి నిమిషంలో అభ్యర్థిని మార్చారని అన్నారు. సర్వోత్తమ రెడ్డి సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. సర్వోత్తమ రెడ్డి అమెరికాలో ఉన్నత ఉద్యోగం వదిలిపెట్టి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పదిహేను సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్వోత్తమ రెడ్డికి టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాల వెంకన్న. కటకం సూరయ్య. . చర్ల పెల్లి రాములు. బోయిన లింగయ్య. గోపగాని సోమయ్య. వెలుగు సత్తయ్య, సంజీవ, మల్లయ్య గతదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024


## ఎల్లమ్మ బండ ఎన్టీఆర్ నగర్‌లో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం రెండవ వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,**

టైమ్స్ అఫ్ వార్త - శేరిలింగంపల్లి



124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం రెండోవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న లక్ష్మి గణపతి సహిత గురు మూల మంత్ర హెూమం,108 కళాశాలతో స్వామి వారికి రుద్రాభిషేకం, స్వామి వారి పుష్పార్చన మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ డివిజన్ కార్పొరేటర్ ఆలయ చైర్మన్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి సాయిబాబా వారిని దర్శించుకోవడం జరిగింది.

## యానిమల్ కేర్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ

టైమ్స్ అఫ్ వార్త - శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధి ఎల్లమ్మబండలో యానిమల్ కేర్ సెంటర్ ను సందర్శించి వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియ గురించి యానిమల్ కేర్ సెంటర్ విది విధా నా ల గురించి సిబ్బంది తో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ యానిమల్ కేర్ సెంటర్ లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని వేరువేరు కెనాల్స్ లో పెట్టి నాలుగైదు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచి వదిలిపెడుతున్నారని అన్నారు. యానిమాల్ కేర్ సెంటర్ ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. అలాగే ఇటీవల వీధి కుక్కల వల్ల జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, యానిమల్ కేర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్‌లో కొందరు హిందూ స్మశాన వాటిక కబ్జా ప్రయత్నం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ అంబేద్కర్ నగర్ లో హిందు స్మశానవాటిక కొందరు కబ్జాదారులు చేరి రేకులతో ఫీనిసింగ్ వేసి స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి స్మశానవాటికను పరిశీలించి అక్రమంగా నిర్మిస్తున్న ఫీనిసింగ్ ను వెంటనే తొలగించాలని పోలీస్ శాఖ వారిని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కబ్జాదారులు ఎవరైనా సరే ఉపేక్షించేదిలేదని , వారిని చట్టపరంగా శిక్షించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఇదే స్మశానవాటికకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి పునాది రాయి వేసి ఇనాగ్రషన్ చేశామని అన్నారు. అతి త్వరలో స్మశానవాటికకు ప్రహరి, అంతర్గత రోడ్లు, వాకింగ్ ట్రాక్ తో పాటు స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎల్లమ్మబండ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటినుంచి అసెంబ్లీ బడ్జె సమావేశాలు

**ఎన్నికల ముందు కెసిఆర్ కొత్త డ్రామాలు**

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాన్ని అడగలేదు హక్కుల కోసం డిమాండ్ చేయలేదని చెప్పారు. 69 శాతం పరివాహక ప్రాంతం ఉన్నా నీటి వాటా సాదించలేదని కేటాహించిన నీటిని కూడా వాడుకోలేదని విమర్శించారు. కేసీఆర్.. ఇరిగేషన్ మంత్రి ఐదేళ్లు చేశారని, మామా.. అల్లుళ్లు ఇద్దరు ఇరిగేషన్ మంత్రి గా చేశారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకోవడం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పునర్విభజన బిల్లు రాసింది నేనే అని కేసీఆర్ చెప్పాడని, బచావత్ ట్రిబ్యునల్ కి అనుగుణంగా కేటాయింపులు అని రాశారని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసులు ఎందుకు వెనక్కి తీసుకున్నారని, ఎస్ఎల్‌బీసీ పాలమూరు ప్రాజెక్టుల పేర్లు కూడా గెజిట్ లో లేవని, మా హక్కులు మాకు కావాలి అని ఎందుకు డిమాండ్ చేయలేదన్నారు. నిలదీయాల్సిన సమయంలో నిలదీయకుండా.. ఇప్పుడు సభ పెడతా అంటున్నారు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకున్నది కేసీఆర్ అని ఆయన విమర్శించారు. పైగా ఇప్పుడు మట్లాడుతున్నారని మంత్రి జూపల్లి ÷ర్ అయ్యారు. ప్రజలు శిక్ష వేసినా..బుద్ధిరాలేదని జూపల్లి వ్యాఖ్యానించారు. నాటకాలు ఆడటంలో కేసీఆర్ దిట్టా అని, పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి కాబట్టి.. నీటి కేటాయింపుల డ్రామా లు వేస్తున్నాడు కేసీఆర్ అని ఆయన అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలన సమయంలో పాలమూరు-రంగారెడ్డికి అనుమతులు ఎందుకు తెచ్చుకోలేదని నిలదీశారు.

# మల్కాజ్ గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వండి

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా



కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు..

# బాలానగర్ నూతన సీఐనవీన్ కుమార్‌కి ఘన సన్మానం

**ప్రజల శ్రేయస్సు కోసం 24గం లు అందుబాటులోనే ఉంటాను. ఏదైనా సమస్యవస్తే అర్ధరాత్రి కూడా ఫోన్ చేయవచ్చు : సీఐ నవీన్ కుమార్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ నవీన్ కుమార్ ను, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల రాము, ముఖ్య సలహాదారు నల్ల విల్సన్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సభ్యులు సీఐను శాల్వతో ఘనంగా సన్మానించారు. అనంతరం సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం 24గం లు అందుబాటు లోనే ఉంటాను. ఏదైనా సమస్య వస్తే, అవసరమైతే అర్ధరాత్రి కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదరు నల్ల విల్సన్ మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు పటిష్ఠమైన రక్షణ కల్పించేందుకు కృషి చేయాలని, శాంతి భద్రతల విషయంలో ఏలాంటి నిర్లక్ష్యం వహించొద్దని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జీడిమెట్ల



రమేష్, కోశాధికారి దాండు రవి కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు దీప్తి, అధ్యక్షుడు సుంకే రామన్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, మాజీకార్యదర్శి మోతె బాలరాజు, లక్ష్మినారాయణ, కుమార్, చింత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# జగద్గిరిగుట్టలో సీపీఐ ఆధ్వర్యంలో..

## బస్ డిపో, మెడికల్ కాలేజ్ ఏర్పాటు చెయ్యాలని కోరుతూ రిలే నిరాహారదీక్ష..

**బస్ డిపో ఎన్నికల హామీ వరకే పరిమితం కావడం దురదృష్టకరం..**

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమ మహేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జగద్గిరిగుట్ట సీపీఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద జగద్గిరిగుట్ట లో బస్ డిపో, మెడికల్ కాలేజ్ ఏర్పాటు చెయ్యాలని కోరుతూ,రిలే నిరాహారదీక్ష లొ కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి,రాజు ,ఇమామ్ లకు పూలదండ వేసి నిరాహారదీక్ష ను నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రతీ ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు తమ మ్యానిఫెస్టోలో హెచ్ఎంటీ స్థలంలో బస్ డిపో,మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి గెలిచాక పట్టించుకోకపోవడం అన్యాయమని ఇప్పుడు గతం కంటే జనాభా పెరిగి బస్సుల రద్దీ పెరిగడం తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడితుందని అలాగే పెరిగిన జనాభా ప్రకారం వైద్య సౌకర్యం కల్పించడానికి సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కూడా నిర్మించాలని, నిర్మించే వరకు సీపీఐ తరపున అనేక పోరాట రూపాలను రూపొందించి ప్రజలకు అవసరాలను చెప్పి ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు.అదే విదంగా జగతగిరిగుట్ట లో రహదారులు చిన్నగా ఉండటం వల్ల నిత్యం ట్రాఫిక్ ఇబ్బంది వస్తుందని కావున వెంటనే రోడ్డును వెడల్ప్ చెయ్యాలని సీపీఐ పోరాటం నిర్వహిస్తే అధికారులు స్పందించినప్పటికి ముందుకు సాగట్లేదని ఈ విషయాన్ని అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు తో ప్రస్తావించేలా చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్ రావ్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు,



మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య,సీపీఐ నాయకులు నగేష్ చారి,ప్రభాకర్, చంద్రయ్య, సామెల్,రవి,యాదగిరి, ఈశ్వర్, నర్సింహ, ఆశయ్య,సుధాకర్, యువజన నాయకులు బాబు,కీర్తి తదితరులు పాల్గొన్నారు..

## 16వ తేదీన జరిగే దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో నిరసన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేఖ విధానాలకు ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాసు అన్నారు బుధవారం తుంగతుర్తి మండల కేంద్రం లోని బిల్లింగ్ వర్కర్స్, గ్రామీణ హమాలీలకు బందు గురించి వివరిస్తూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా అనేకమంది ఉపాధి అవకాశాలను ఉద్యోగాలను కోల్పోవడం చేత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పేద మధ్యతరగతి వర్గాలపై పన్నుల రూపంలో అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు కష్టజీవులు కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఎత్తివేసి వాటి స్థానంలో నాలుగు కోడులను తీసుకురావడం చేత కార్మికులకు నష్టం వచ్చే అవకాశం ఉందని అన్నారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు పోయే విధంగా చట్టాలను రూపొందిస్తున్నారని అన్నారు నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచడం పెట్రోల్ డీజిల్ ధరలను అనేకసార్లు పెంచడం దీనివల్ల ప్రజలపై అనేక భారం పెరిగిందని అన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ఆలయాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టి తిరిగి అధికారంలోకి రావడం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు అందుకే ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నందున 16న జరిగే ఈ దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్ రమేషు అసంఘటిత కార్మికులు దేవా సతీషు సుందర్ వెంకన్న మల్లయ్య సోమయ్య నాగేషు తదితరులు పాల్గొన్నారు

## మూసాపేట్‌లో ఘనంగా అంబేద్కర్ సతీమణి రమాబాయ్ 126వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ అంబేద్కర్ నగర్ గుడ్ షెడ్ రోడ్ పాతపల్లి శివ శంకర్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి రమాభాయ్ అంబేద్కర్ 126వ జయంతి ని మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు రమాబాయ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రమబాయ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను చిన్నపుడే వివాహం చేసుకుంది. అంబేద్కర్ ఈ స్థాయిలో ఉన్నడానికి కారణం రమబాయ్ అని వారు అన్నారు. బాబాసాహెబ్ విదేశాలలో చదువుతున్న సమయంలో రమబాయ్ ఎన్నో కష్టాలతో కుటుంబ భారాన్ని మోసింది, అంబేద్కర్ వెన్నెంటే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షు లు తూము వేణు,ఎక్స్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, నర్సింహా యాదవ్, సురేష్, శేఖర్ గౌడ్, పెరుమాండ్ల నర్సింగ్ రావు, పాండు, కరెమ్మ, టింకు, చేతన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

# సిపిఐ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**పార్టీ శ్రేణులకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి దిశా నిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




సిపిఐ పార్టీ సభ్యత్వం అంటే కేవలం గుర్తింపు కార్డు గానే భావించకుండా సిపిఐ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి సిపిఐ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ పార్టీ శ్రేణులకు పార్టీ సభ్యత్వాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముత్యాల యాదిరెడ్డి ఆయన చేతుల మీదుగా పార్టీ సభ్యత్వాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. కార్మికులు కర్షకులు పేదల పక్షాన పోరాటాలు కొనసాగించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందన్నారు. ఎర్రజెండాను నమ్ముకుని చెడిపోయిన వారు, ఎర్రజెండాను ఎదిరించి సుఖంగా జీవించిన వారు చరిత్రలో లేరన్నారు. ఎర్రజెండా నీడలో గూడు లేని పేద ప్రజలందరికీ నీడ కల్పించాలని ఏకైక లక్ష్యంతో భూ పోరాటాలు కొనసాగించి వేలాదిమంది నిరుపేదలకు గూడు కల్పించిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందన్నారు. గత సంవత్సర కాలంగా పాపాయిగూడ భూదాన్ భూమిలో వేలాదిమంది నిరుపేదలు సిపిఐ పార్టీ జెండాను నమ్ముకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి సొంతింటి కల సాకారం అయ్యేందుకు తమ శక్తి వంచన లేకుండా పేదల పక్షాన భూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లా పూర్మెట్ మండల కార్యవర్గ సభ్యులు దాసరి ప్రసాద్, నిరంజన్, కూర్మయ్య, ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవికే విరమణ ప్రజా సేవకు కాదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



పదవికే విరమణ కానీ ప్రజాసేవకు కాదని, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణను చేసిన సీఎం కేసీఆర్ పాలనలో సర్పంచులు గా బాధ్యతలు చేపట్టిన మీ కీర్తి ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని గ్రామ సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు అందరికీ ఆమె చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికించిన కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఘనత మీకే దక్కుతుందన్నారు. మీ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించారన్నారు. నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, ట్రాలీలు ట్యాంకర్లు ట్రాక్టర్లు వైకుంఠ దామాలు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు మీ హయాంలోనే జరిగాయన్నారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి హరిత విప్లవానికి నాంది పలికారనీ, సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిష్యత్తుకు బాటలు వేశారనీ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారన్నారు. ఐదేళ్ల పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న సర్పంచ్లకు ఉప సర్పంచ్లకు, వార్డు సభ్యులకు సబితా ఇంద్రారెడ్డి అభినందనలు తెలియజేశారు. గ్రామాల ప్రథమ పౌరులుగా మీ సేవలు అమోఘం. మీ సేవలకు గుర్తింపుగా రిజర్వేషన్లు, అన్ని అవకాశాలు మళ్ళీ కలిసి వచ్చి తిరిగి ప్రజాక్షేత్రంలో రావాలని ఆమె ఆకాంక్షించారు.

# గందరగోళంలో స్కూల్ విద్యార్థులు.. సెలవు ఉన్నట్టా.. లేనట్టా..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి




ఇటీవల తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం షబ్ -ఎ- మేరాజ్ ను పురస్కరించుకుని గురువారం నాటి ఐచ్ఛిక సెలవును సాదారణ సెలవుగా ప్రకటించినట్లు తెలిపిన నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో కొంత మేర గందరగోళం నెలకొంది. సెలవు దినంగా ప్రకటించినప్పటికీ విద్యాశాఖ నుండి ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు. దీంతో గురువారం సెలవు ఉంటుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. షబ్ - ఎ- మేరాజ్ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ సెలవుగా మార్చిన ఉత్తర్వులు.. తెలంగాణ లో కొంత మేరకు గందరగోళం కలిగించాయి. కాబట్టి గురువారం ఐచ్ఛిక సెలవుగానే పరిగణనలోకి తీసుకుని నడుచుకోవాలని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్



మండలంలోని రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల పల్లి దుబ్బా గౌడ్ మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు నేతలు పేర్కొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సు.

**నిర్వహించిన ఎంపీడీవో బయ్యారపు అశోక్**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో బుధవారం ఎంపీడీవో బయ్యారపుఅశోక్, గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరుగుదొడ్లు ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని వాడిన నీటిని వృధాగా గ్రామంలో ఉన్న రోడ్లపైకి వదలకూడదని సూచించారు డ్రైనేజ్ వీధి దీపాలు డ్రైనేజీలో పూడిక తీత పనులు చేపడతామని తెలిపారు అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఏ సమస్య ఉన్న వాటిని అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె జమాలుద్దీన్, పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టి కొండ రామకృష్ణ, ఎస్కే జానీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ జనబోయిన గోవిందు, బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, కొమ్మినేని నాగేశం, కొమ్మినేని నర్సయ్య, సీతారాములు, ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



# నమ్మశక్యం కాని కథనాల ప్రసారం లో నిజమెంత ...

**విద్యార్థినుల మరణాలపై వ్యక్తిగత ఆలోచనలతో ఆసభ్యకర కామెంట్లతో ప్రసారం చేయడం సమాజానికి మంచిది కాదు..**

**పారదర్శకంగా విచారణ జరుపుతున్నాం. సాక్షాధారాలను కోర్టులో సమర్పిస్తాం.**

**చట్టపరంగా ప్రసారహక్కులను రిజిస్ట్రేషన్ చేసుకొని సున్నితమైన అంశాలను ప్రసారం చేయండి**

**పిల్లల తల్లిదండ్రులలో భరోసా కల్పించి వసతి గృహాలకు విద్యార్థినులను రప్పిస్తాం.**

**రాచకొండ భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



గత కొన్ని రోజుల క్రితం భువనగిరి ఎస్సీ హాస్టల్లో సూసైడ్ చేసుకున్న పదవ తరగతి విద్యార్థినుల మరణాలపై సోషల్ మీడియాలో, ప్రచార సాధనాలలో పత్రికలలో ప్రచురితమైన కథనాలు నమ్మశక్యం కాని వాటిని ప్రజలు నమ్మరాదని రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం చేపట్టిన వాహనాల తనఖీ కార్యక్రమంలో భాగంగా మీడియాతో ఆయన మాట్లాడారు. భువనగిరి ఎస్సీ హాస్టల్లో గత శనివారం రాత్రి చోటు చేసుకుంన్న సంఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనపై కొందరు సోషల్ మీడియాలో ప్రచార సాధనాలలో క్రియేటివిటీ కోసం, వారి వ్యక్తిగత ఆలోచనలకు అనుగుణంగా కథనాలను ఎంచుకొని అసభ్యకరమైన కామెంట్లను ప్రసాదం చేయడం సమాజానికి మంచిది కాదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సున్నితమైన అంశాలపై సోషల్ మీడియాలో ప్రసారం చేయాలనుకునేవారు చట్టపరంగా వారు రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రసారం చేసుకోవాలని డి సి పి హితువు పలికారు. ఇదిగో తోక.. అది అదిగో పులి అన్న చందాన మృతి చెందిన విద్యార్థుల పట్ల, ఇతరుల గురించి పబ్లిక్ లో పెట్టే కట్టుకథలను ప్రసారం చేయడం మంచిది కాదని తెలిపారు. దురదృష్టకరమైన సంఘటన జరిగిన అనంతరం పిల్లల తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్.36/2024 అండర్ సెక్షన్ 174 సిఆర్ పిసి అనుసరించి అనుమానాస్పద మృతి కేసు కట్టామని డిసిపి తెలిపారు. విచారణలో భాగంగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే ముందు రాసి వున్న సూసైడ్ నోట్ ను స్వాధీనపరచుకున్నామని తెలిపారు. అంతేగాక ఎవిడెన్స్ కోసం హాస్టల్లోని తోటి విద్యార్థుల స్టేట్మెంట్లను కూడా నమోదు చేసుకుందామని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి పోస్ట్ మార్టం రిపోర్ట్ ను కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన విద్యార్థుల శరీరాలపై ఎటువంటి గాయాలు లేనట్లు పియంపి నివేదిక స్పష్టం చేస్తుందని అన్నారు. సూసైడ్ నోట్లోని రాతలను పరిశీలించేందుకు ఫొరెన్సిక్ రిపోర్ట్ కోసం ఎదురుచూస్తున్నామని, క్లూస్ టీం నివేదిక రాగానే క్రిమినల్ చట్టాలు కనుగుణంగా తాము జరిపిన సమగ్ర విచారణ నివేదిక సాక్షాధారాలను సీల్డ్ కవర్లో కోర్టు లోసమర్పించనున్నామని డిసిపి తెలిపారు. ఈ సంఘటన అనంతరం ఎస్సీ హాస్టల్ లో ఉంటూ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు తమ తమ ఇండ్లకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. అయితే పిల్లల తల్లిదండ్రులలో నెలకొని ఉన్న సందేహాలను, భయాందోళనలను తొలగించి వారిలో భరోసా కల్పించి తిరిగి విద్యాసంస్థలకు రప్పించే విధంగా తాను, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులందరం వారితో నిరంతరం ప్రయత్నిస్తున్నామని, అతి త్వరలో వారందరికీ పాఠశాలలో చేరి, ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# భువనగిరి రాచకొండ జోను నేర రహితజోన్‌గా తీర్చిదిద్దుతాం

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తాం**

**భువనగిరి ప్రధాన రహదారులలోని ఆక్రమణలను తొలగిస్తాం, పిటి కేసులు పెడతాం**

**డిసిపి రాజేష్ చంద్ర**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో రాచకొండ పోలీసులు భారీ స్థాయిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాల సంచారాన్ని నిరూపించేందుకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టారు. హనుమకొండ హైదరాబాద్ రహదారిలో కేవలం 10 నిమిషాలలో నెంబర్ ప్లేట్ లేని 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని డిసిపి వెల్లడించారు. అందరూ నెంబర్ ప్లేట్ లోని అక్షరాలను స్క్రాచ్ చేయడం, ప్లేట్ ను వంచి పెట్టడం వంటి వాటిని కూడా గుర్తించి అదుపులో తీసుకున్నామని తెలిపారు. కొందరైతే 8000 కిలోమీటర్లు తిరిగిన బండిని కూడా కొత్త బండి అని వాదిస్తున్నారన్నారు. నేరపురిత కోణంలో గమనిస్తే నిత్యం చోటుచేసుకుంటున్న అసాంఘిక కార్యక్రమాలలో, మత్తు పదార్థాల ప్రమాణాలు నెంబర్ ప్లేట్ లేని బండ్లు పట్టుబడుతున్నాయని డిసిపి వెల్లడించారు. భువనగిరి పట్టణానికి ఇరువైపులా జాతీయ రహదారులు ఉన్నాయని. రేష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ చేస్తున్న డ్రైవింగ్, మద్యపానం సేవించి వాహనాలు నడపడంతో చోటు చేసుకుంటున్న దుర్ఘటనలలో ప్రతి రెండు రోజులకు ఒకసారి ఒకరు మృతి చెందుతున్నారని వివరించారు. రోడ్డు ప్రమాదాలను అడ్డుకట్ట వేయాలంటే, నేరాలను నిరోధించాలంటే ప్రజల సహకారం అవసరమని భువనగిరి డిసిపి అన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల భువనగిరి రాచకొండ జోనుగా తీర్చిదిద్దేంతవరకు వాహనాల తనిఖీలు ఎక్కడో ఒకచోట నిత్యం నిర్వహించబడుతుందని డిసిపి హామీ ఇచ్చారు. భువనగిరి ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి మున్సిపల్ స్థలాలలో రోడ్లకేరి వైపులా టీ బండ్లు, గప్చుప్ బండ్లు, సెల్ సిం విగ్రహించే అంబరిల్లా వ్యాపారస్తులు, పండ్ల వ్యాపారస్తులు, రోడ్డు స్థలాలను ఆక్రమించుకొవడతో పాదచరులకు, వాహనాచోదకులకు ఎన్నో ఇబ్బందులు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. ఇటువంటి విషయాలలో పలు ఫిర్యాదులు నా దృష్టికి వచ్చాయని తెలిపారు. భువనగిరి ట్రాఫిక్ ఏ సి పి తో సంప్రదించానని రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సంస్థల ముందు అక్రమంగా, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించి ఆక్రమించుకున్న వాటిని తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి వారి పై పిటి కేసులు నమోదు చేసి కోర్టుకు పంప నున్నామని డిసిపి తెలిపారు. వంద ఫీట్ల రోడ్డు అక్రమ పార్కింగ్ లు, అక్రమ వ్యాపారాల వల్ల ఇటు 20 అటు 20 ఫీట్ల రోడ్డుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సంప్రదించి అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం ట్రాఫిక్ పోలీసులు, తమ పోలీసులు చర్యలు చేపట్టనున్నారాని తెలిపారు. త్వరలో ప్రధాన చౌరస్తాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ ఉల్లంఘన, అక్రమ పార్కింగ్ ల గుర్తింపు, రోడ్లపై అక్రమ వ్యాపారస్తులను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ నుండి మేడారంకు కోయ పూజారుల పాదయాత్ర

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

శ్రీ మేడారం జాతర సందర్భంగా సమ్మక్క-సారక్క తల్లుల ఆశీస్సులు అందరికీ ఉండాలని, అనుకున్న పనులు సజావుగా జరగాలని సమ్మక్క సారలమ్మ పూజారులు కోయవాడ బీరన్నకుంట నుండి బుదవారం మూడవరోజు పాదయాత్రను ములుగు వరకు కొనసాగించారు. శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ కొంగుబంగారమై అమ్మవారి ఆశీస్సులు కోయ జాతిపై, ప్రజలపై ఉండాలని 40 మంది భక్తులు పాదయాత్రను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అల్లం మస్తాన్, సిరిగిరి బాబు, అల్లం కన్నయ్య, సిరిగిరి ముఖేష్, సిరిగిరి సాయి, అల్లం బాబు, సిరిగిరి నాగమణి, అల్లం మస్తానమ్మ, సిరిగిరి సమ్మక్క, భాజమ్మ ఈ పాదయాత్రలో పాల్గొని, అమ్మవారు ఆశీస్సులు పొందాలని, జై సమ్మక్క జై సారక్క అంటూ పాదయాత్రలో నినాదాలు చేస్తూ ఈ పాదయాత్రను చేస్తున్నామని కోయ పూజారులు తెలిపారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-02-2024
11

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో వీగిపోయిన అవిశ్వాసం




వరంగల్ ఆర్డీవో వాసు చంద్ర

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్లపై జనవరి నెలలో ఆర్టీవోకు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని కౌన్సిలర్ లు తొమ్మిది మంది కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో పిబ్రవరి 7 బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఆర్డీవో వాసు చంద్ర ఆధ్వర్యంలో ఆవిశ్వాసం తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ ఆవిశ్వాసానికి మద్దతుగా 6గురు కౌన్సిలర్లు 1వార్డు, 12వార్డు, 5వార్డు, 8వ వార్డు, 7వార్డు,10 వార్డు హాజరైనారు. దీంతో కోరం లేక పోవడంతో మధ్యాహనానికి వాయిదా వేశారు. మధ్యాహ్నం కౌన్సిలర్లు ఎవరు హాజరు కాక పోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లుగా అధికారంగా ఆర్డీవో ప్రకటించారు. అనంతరం ఆవిశ్వాసానికి హాజరైన కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ లో జరిగిన అక్రమాలపైన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్లపై 9మంది కౌన్సిలర్లము కలిసి అవిశ్వాసం ప్రవేశపెట్టామని, ఇందులో ఇద్దరు కౌన్సిలర్లు ప్రలోబాలకు లొంగి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్లకు మద్దతు పలికారన్నారు. ఎన్నోసార్లు మీడియా ముందు కూడా అవినీతి జరిగిందని చెప్పామని వారు తెలిపారు. మున్సిపాలిటీ లో అవినీతి జరిగిందంటూ రోడ్డెక్కి మీడియా ముఖంగా చెప్పి న కౌన్సిలర్లలో ఇద్దరు కౌన్సిలర్ లు అవిశ్వాస తీర్మానంలో పాల్గొనకుండా అవినీతికి మద్దతు తేలిపారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు నుండి కౌన్సిలర్లు అసంతృప్తితో చైర్ పర్సన్ వైస్ చైర్మన్లపై గుర్రుగా ఉండి, రూ.6కోట్ల అవినీతి జరిగిందం టూ మీడియాముందు, అప్పటి కమిషనర్కు పిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అప్పట్లో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మె ల్యే కౌన్సిలర్లను బుజ్జగించి అంతర్గత విభేదాలను సర్దు మనిగేలా చేశాడు. అప్పట్లో సద్దుమణిగిన అవిశ్వాసం బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత తెరపైకి వచ్చింది. దినికి కొంతమంది బిఆర్ఎస్ కౌన్సిలర్ లు మద్దతు పలకడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనవరి నెలలో ఆర్టీవోకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కౌన్సిలర్ లు తొమ్మిది మంది కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో బుధవారం అవిశ్వాసం ప్రవేశపెట్టారు. కానీ కోరం లేకపో వడంతో వీగిపోయింది. మున్సిపాలిటీ పరిధిలో ఏలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా వర్ధన్నపేట ఏసిపి రఘు చందర్, సిఐ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోనా, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

### సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష మంత్రులు

**హైదారబాద్,ఫిబ్రవరి7 :** గురువారం నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు త్వరితగతిన అందించాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకునేలా శాసనసభ వ్యవహారాల మంత్రి తోడ్పాటు అందించాలని గుత్తా కోరారు. భద్రత, రక్షణ వ్యవహారాల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీల అనుమతి విషయంలో ఆచితూచి చర్యలు చేపట్టాలని సూచించారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమావేశాలు నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పట్లు ఆయా విభాగాల అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మండలి, శాసన సభకు ఎన్నికైన నూతన సభ్యులకి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. శాసనసభ సమావేశాల సమయంలో అన్ని విభాగాలను కోఆర్డినేట్ చేసేందుకు, త్వరితగతిన సమాధానాలు సభ్యులకు అందించేందుకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ సమావేశాల్లో మంత్రులకు సబ్జెక్టుల వారీగా బాధ్యతలు ఇస్తున్నామని, సభ్యుల ప్రశ్నలకు వీలైనంత త్వరగా సమాధానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కు సూచించారు. ప్రోటోకాల్ విషయంలో తప్పిదాలు జరగవద్దని, గతంలో ప్రోటోకాల్ విషయంలో తాను కూడా బాధితుడిని అని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేసుకున్నారు. మండలిని అసెంబ్లీ ప్రాంగణంలో కు త్వరితగతిన షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కారం చెయ్యాలని చీఫ్ సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కొత్త సభ్యుల కోసం సమావేశాల తర్వాత రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, భద్రతపై సమక్షలో.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ డిపా÷-టం÷-మెంట్ రామకృష్ణ రావు, డీజీపీ రవి గుప్త, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ముగ్గురు పోలీస్ కమిషనర్లు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు

(మొదటి పేజీ తరువాయి)..

ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషిం చాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చలేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్చా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు లేఖ రాసారని, ఈ వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తే పని ప్రమాణాలు తగ్గిపోతాయని నెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ మార్గదర్శకులలో ఒకరు అమెరికాలో కూర్చుంటారని, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అబేంద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ఇంకెంతో దూరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కొందరు దీనిని మోదీ 3.0 అని అంటున్నారని చెప్పారు. మోదీ 3.0లో వికసిత్ భారత్‌ను మరింత పటిష్టం చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు పెరుగుతాయని, అనేక మంది డాక్టర్లు వస్తారని, చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు.

## డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ

**హైదరాబాద్,ఫిబ్రవరి7 :** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమి డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమి సీఈవో ఎస్.ఎన్.రెడ్డి, ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్.ఆర్.ఎస్.సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమిలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమి సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమి అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

# పంటపొలాల్లో వేసిన భగీరథ నీటి పైప్ లైన్..

- తొలగించాలని కలెక్టర్ కు పిర్యాదు..
- స్వంత ఖర్చులతో రైతే తొలగింపు..
- గ్రామాల్లో భగీరథ నీటి సరఫరా బంద్..
- ఇబ్బందుల్లో ప్రజలు..











టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో గ్రామాలకు పంపిణీ చేసే మిషన్ భగీరథ త్రాగు నీటి పైప్ లైన్ నిర్మాణంలో అధికారులు చేసిన తప్పిదాలకు రైతే తన పొలంలో వేసిన పైప్ లైన్ తన స్వంత ఖర్చులతో తొలగించు కోవాల్సి వచ్చిన పరిస్థితి నెలకొంది. పలితంగా సదరు రైతు తన పట్టా భూమిలో నుండి పైప్ లైన్ నిర్మాణం తొలగించి మరోచోటునుండి వేస్తుండడంతో ఆరు గ్రామాల ప్రజలకు గత ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వివరాలు ఇలా వున్నాయి.ఎడపల్లి మండలంలోని జంలం గ్రామ శివారులో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన మిషన్ భగీరద పైప్ లైన్ నిర్మాణాన్ని జావిద్ అనే ఓ రైతు పంటపొలంలో నుండి వేశారు. రైతు అనుమతి లేకుండా పంటపొలంలో నుండి వేయడం వలన తనకు ఇబ్బంది గా వుందని పేర్కొంటూ రైతు తన భూమిలో నుండి మిషన్ భగీరద పైప్ లైన్ తొలగించి ఇతర ప్రదేశానికి షిఫ్ట చేయాలని కోరుతూ,జిల్లా కలెక్టర్ కు గత ఆరు నెలల క్రితం మొర పెట్టుకున్నారు. పలుమార్లు కలెక్టర్‌ను కలిసి ప్రజా వాణిలో పిర్యాదు చేయగా ఎట్టకేలకు కలెక్టర్ మిషన్ భగీరద అధికారులకు పైప్ లైన్ సమస్య పరిష్కరించాలని ఆదేశించడ ంతో మిషన్ భగీరద పైప్ లైన్ తొలగించడానికి మరోచోటుకు షిఫ్ట చేయడానికి నిదులు లేవని చేతులెత్తెశారు. దీంతో చేసేది లేక రైతు తన స్వంత ఖర్చుతో తానే పైప్ లైన్ తొలగించి మరోచోటుకు బదిలీ చేస్తానని అంగీకరించడంతో అధికారులు రైతు కు పైప్ లైన్ తొలగించు కోవడానికి అనుమతించారు. దీంతో రైతు పైప్ లైన్ తొలగించి,మరో చోటుకు లైన్ షిఫ్ట చేసే పనికి శ్రీకారం చుట్టారు.దీంతో గత ఐదు రోజులుగా పనులు జరుగుతుండడంతో మండలంలోని జైతాపూర్, ఎమ్మెస్సిపారం, బాపూనగర్, ధర్మారం,జానకంపేట్, పోచారం, నెహ్రూ నగర్ గ్రామాలకు మిషన్ భగీరద నీరు సరఫరా కాలేదు. అంతేకాకు ండా బుధవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు భగీరథ నీటి సరఫరా బంద్ అయింది. దీంతో ఈ గ్రామాలలో త్రాగు నీటికి,ఇతర అవసరాలకు సరిపడ నీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఇదిలా వుండగా అనుభవం లేని వ్యక్తులతో రైతు పైప్లైన్ తొలగించి ఇష్టానుసారం మరో చోటుకు పైప్ లైన్ షిఫ్ట చేస్తున్నారు. దీన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు పనులు జరిగే చోట అడ్రస్ లేకుండా పోయారు. పనులు సరిగా చేయని పక్షంలో పైప్ లైన్ లీకై త్రాగునీటి సరఫరాకు ఆటంకం కలిగే అవకాశం లేకపోలేదు. కావున అధికారులు దగ్గరుండి పనులు జరిపించి పైప్ లైన్ పనుల్లో తిరిగి సమస్యలు రాకుండా చూడాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో కొత్త కాలువ కబ్జా..


### గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

### ప్రజావాణిలో ఇరిగేషన్ లో ఫిర్యాదు

### కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్









భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని కొత్త కాలువ కొందరు వ్యక్తులు కబ్జా చేశారని సోమవారం ప్రజావాణిలో ఇరిగేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంతకుముందు ఇదే కాలువ లో శివాలయాన్ని నిర్మించారు. నిర్మించే సమయంలో కొంతమంది గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు అయినప్పటికీ ఆలయ నిర్మాణం చేపట్టారు. కాల్వలోకి మట్టిని పూడ్చుకుంటూ కబ్జాకు తెర లేపారు. మరోసారి గ్రామస్తులంతా అభ్యంతరం తెలిపిన దౌర్జన్యంగా కబ్జాకు పాల్పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. కొత్త కాలువ ద్వారా కాచాపూర్ పెద్ద చెరువు నుండి పెద్ద మల్ల రెడ్డి పెద్ద చెరువులోకి నీరు ప్రవహిస్తుంది. ఇట్టి కాల్వను కబ్జా ద్వారా పూడ్చడం వల్ల పెద్ద మల్లారెడ్డి చెరువు ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఈ కాలువను పూడ్చడం వల్ల భవిష్యత్ తరాల ఉనికి కలుగుతుంది. కాబట్టి ఈ కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066